ప్రజాశక్తి

శనివారం 16 డిసెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మాట్లాడుతున్న మోపిదేవి వెంకటరమణ

అధిష్టానం నిర్ణయమే.. శిరోధార్యం..

టిక్కెట్ ఇచ్చిన వారి విజయానికి కృషి: మోపిదేవి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

అధిష్టాన నిర్ణయమే శిరోధార్యమని, ఈ విషయంలో ఎటువంటి అపోహలకు తావులేదని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. రేపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా డాక్టర్ ఈవూరి గణేష్‌ను నియమించిన నేపథ్యంలో తొలిసారి వైసిపి చెరుకుపల్లి మండల కార్యాలయంలో ఏర్పాటుచేసిన పార్టీ కార్యకర్తల సమావేశం, విలేకరుల సమావేశంలో మోపిదేవి మాట్లాడారు. సామాజిక సమీకరణాలు, గెలుపోటముల పరిస్థితులను బట్టి అధిష్టానం ఎటువంటి నిర్ణయం తీసుకున్నప్పటికీ దానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని కార్యకర్తలను కోరారు. టిక్కెట్ ఎవరికి ఇచ్చినప్పటికీ వారి విజయానికి కషి చేస్తానని మోపిదేవి అన్నారు. ఏమైనా చిన్నచిన్న విభేదాలు ఉన్నప్పటికీ అందరం కూర్చొని సర్దుబాటు చేసుకుంటామని, ఈ విషయంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశానుసారం ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో మాజీ శాసనసభ్యులు బుడా చైర్మన్, దేవినేని మల్లికార్జునరావు, మండల పరిషత్ అధ్యక్షులు రత్న ప్రసాద్, మాజీ అధ్యక్షులు చెన్ను కోటేశ్వరరావు, చీరాల ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉక్కుపాదం మోపినా..
ఉక్కు సంకల్పంతో..

- అంగన్‌వాడీల సమ్మె ఉధృతం
- అన్ని చోట్లా కేంద్రాల తాళాలు పగలగొడుతున్న అధికారులు
- నల్లచీరలు, కళ్లకు గంతలతో కార్యకర్తల నిరసనలు

పొదిలిలో తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ చేపట్టిన అంగన్‌వాడీల సమ్మెపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ప్రభుత్వ ఆదేశాలతో అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను అధికారులు అన్నిచోట్లా పగలగొడుతున్నారు. సమ్మెను ఎక్కడికక్కడ అడ్డుకొనేందుకు ప్రయత్నిస్తున్నారు. అయినా అంగన్‌వాడీలు వెనుకడుగు వేయడం లేదు. సమ్మెను మరింత ఉధృతం చేశారు. అన్ని ప్రాంతాల్లో నిరసనలు హోరెత్తుతున్నాయి. శుక్రవారం ఎక్కువచోట్ల అంగన్‌వాడీలు నల్లచీరలు, కళ్లకు గంతలతో నిరసన తెలిపారు. బాపట్లలో అక్బర్‌పేట అంగన్వాడీ కేంద్రం తాళాలను అధికారులు పోలీసుల సాయంతో పగలగొట్టడంతో అంగన్‌వాడీలు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. అంతకుముందు సమ్మె శిబిరం వద్ద అంగన్‌వాడీలు వంటావార్పుతో నిరసన తెలిపారు.

బాపట్లలో అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగలగొడుతున్న అధికారులు, సిబ్బంది

అంగన్‌వాడీల సమ్మె కొనసాగుతోంది. నాలుగు రోజైన శుక్రవారం కూడా సమ్మెను విజయవంతంగా నిర్వహించారు. ఎన్ని బెదిరింపులు వచ్చినా ఎక్కడా అంగన్‌వాడీలు పట్టువీడలేదు. కేంద్రాలకు వెళ్లలేదు. ప్రాజెక్టు కార్యాలయాల వద్ద శిబిరాలు వేసుకొని అక్కడే భైఠాయిస్తున్నారు. రాత్రీపగలూ అనే తేడా ▶ 2లో

బాపట్లలో వంటావార్పుతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

'మార్పుల' సంక్షోభం

- వైసిపిలో అన్ని నియోజకవర్గాల్లో వేరు కుంపట్లు
- బాలినేని జోక్యం లేనందునే సహకరించని శ్రేణులు
- అధిష్టానం ఏకపక్ష నిర్ణయంతో అంతా అయోమయం



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లా పార్టీ పగ్గాలు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి అప్పగిస్తున్నట్లు వైసిపి కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే.. ఇప్పుడు జరిగిన ఇన్‌ఛార్జిల మార్పుల వ్యవహారంలో ఆయనకు చెప్పకుండా అధిష్టానం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడంతో పార్టీలోనే పెద్ద చర్చగా మారింది. పార్టీలో సీనియర్ నేతగా ఉన్న బాలినేని చెప్పకుండా తాము కూడా సహకరించలేమని నియోజకవర్గాల్లో కీలక నేతలు అంటున్నారు. అందుకే కొత్తగా నియమితులైన ఇన్‌ఛార్జిలు నియోజకవర్గాలకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. వెళ్లినా అక్కడ ఎవరూ సహకరిస్తారు? ఎవరు ఇబ్బంది పెడతారనే భయం కూడా వెంటాడుతోంది. సమన్వయ లోపం స్పష్టంగా ఉంది. పార్టీలో వర్గపోరు కూడా తీవ్రమవుతోంది. చేపట్టే మార్పులపై ముందుగా కనీసం జిల్లా నేతలతోనూ మంతనాలు జరిపిన దాఖలాల్లేవు. జిల్లాలో ముఖ్యనేతలుగా ఉన్న ఒకరిద్దరినైనా పిలిచి చర్చించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నారు. ఈ మార్పులపై బాలినేని కూడా అంతర్మథనంగా ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. నియోజకవర్గాల్లో అంతర్గత సంక్షోభాలు తెరపైకి వచ్చాయి. ఇప్పటివరకూ పార్టీ కోసం పనిచేసిన వారిని పక్కనపెట్టడంపై భగ్గుమంటున్నారు. ఎన్నికల నాటికి ఇవి కొత్త సవాళ్లుగా మారతాయనే విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. గెలుపే లక్ష్యంగా తీసుకున్న ఈ నిర్ణయాలు ఇక్కడ నేతలతో చర్చించకుండా చేయడంపై పార్టీలోనే విస్మయం కనిపిస్తోంది. పైగా మంత్రులు ఇద్దరికీ స్థాన చలనం తప్పలేదు. వాళ్లు కూడా అయిష్టంగానే వస్తున్నారు. వైపాలెం నుంచి గెలిచిన మంత్రి ఆదిమూలపు సురేష్ ఈసారికి సిట్టింగు స్థానంలోనే ఉంచాలని సిఎం జగన్‌కే మొరపెట్టుకున్నారు. సర్వేలు సానుకూలంగా లేవనే సాకుతో ఆయన్ను కొండపికి నెట్టారు. ఇపుడు వైపాలెంలో పార్టీ నేతలు భగ్గుమంటున్నారు. రాజీనామాలకు సిద్ధమయ్యారు. మంత్రి సురేష్ వారిని సర్దుబాటు చేస్తున్నారు. ఆయనకు కొండపి ఇష్టం లేదని సుస్పష్టం. ఇక కొండపిలోనూ ఇప్పటి వరకూ వర్గపోరు ఉంది. కొత్తగా మంత్రి అడుగుపెడితే జరిగే సామాజిక మార్పులు కూడా చర్చలోకి వస్తున్నాయి. నాయకత్వం ఇక్కడ వర్గాలుగా చీలింది. మంత్రి వస్తే అన్నీ సర్దుకుంటాయనే చర్చ ఉన్నా బాలినేని పాత్ర కూడా కీలకంగా మారింది. ఇంకా మంత్రి సురేష్ కొండపిలో అడుగుపెట్టలేదు. సంతనూతలపాడులో ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జునకు గడ్డు పరిస్థితి వచ్చింది. ఆయన వచ్చి జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లిని కలిశారు. మిగతా మండలాల నాయకులకు ఫోన్లు చేసి కలవాలని చెప్పారు. బాలినేని చెప్పకుండా తామేమీ నిర్ణయం తీసుకోలేమని కొందరు మండల నేతలు బహిరంగంగానే చెబుతున్నారు. బాలినేనిని కలిసి చర్చించాకే సహకారంపై నిర్ణయం ఉంటుందన్నారు. హఠాత్తుగా ▶ 2లో

ఆశాలపై ఒత్తిడి చేస్తే
చూస్తూ ఊరుకోం..

- ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి
- ఒంగోలు, బాపట్లలో మానవహారం

బాపట్లలో మానవహారంగా అశావర్కర్లు, ఇన్‌సెట్లో మాట్లాడుతున్న ధనలక్ష్మి

ప్రజాశక్తి-బాపట్ల

ప్రజారోగ్యం విషయంలో ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధాన కర్తలుగా అహర్నిశలూ సేవలందిస్తున్న ఆశా వర్కర్లపై పనిఒత్తిడి పెంచితే చూస్తూ ఊరుకోబోమని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆశా కార్యకర్తల 36 గంటల సమ్మెలో భాగంగా శుక్రవారం జిల్లా నలు మూలల నుండి సమ్మెకు విచ్చేసిన ఆశా కార్యకర్తలు బాపట్ల పాత బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద జిబిసి రోడ్డుపై మానవహారం నిర్మించి.. నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ధర్నాకు సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య మద్దతు తెలిపి.. మాట్లాడారు. వెంటనే ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అద్యక్షుడు సిహెచ్.మణిలాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్, నాయకులు వి.వెంకటేశ్వరమ్మ, వాణి, ▶ 2లో

ఒంగోలులో ధర్నా చేస్తున్న ఆశావర్కర్లు

'మార్పుల' సంక్షోభం

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే సుధాకర్‌బాబును పక్కనబెట్టి ఇన్‌ఛార్జిగా మంత్రిని వేయడంపై జీర్ణించుకోలేకపోతున్నారు. బాలినేని పాత్ర ఇక్కడా కీలకంగా మారింది. అద్దంకి విషయానికి వస్తే ఇక్కడా అదే పరిస్థితి. టిటిడి మాజీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి సన్నిహితుడుగా ఉన్న పాణెం హనిమిరెడ్డికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకూ ఇన్‌ఛార్జిగా ఉన్న చైతన్య వర్గం రగలిపోతోంది. నియోజకవర్గ ముఖ్యనేతలు, కార్యకర్తతో సమావేశమైన సీనియర్ నేత గరటయ్య, శాప్‌ఛైర్మన్ బాచిన చైతన్యలు భవిష్యత్ వ్యూహంపై దృష్టి సారించారు. కొంతకాలం వేచిచూద్దామనే ధోరణిలో ఉన్నారు. ఇదిలా ఉండగా ఇన్‌ఛార్జిగా నియమితులైన హనిమిరెడ్డి పార్టీ అగ్రనేత వైవి.సుబ్బారెడ్డితో నియోజకవర్గంలోకి అడుగుపెట్టేందుకు సన్నాహాల్లో ఉన్నారు. సోమవారం నాడు ఆయన అద్దంకికి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంకా కొన్ని మార్పులు, చేర్పులపై చర్చ సాగుతోంది. మార్కాపురం, దర్శి, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాలకు అభ్యర్దులను ఖరారు చేయాల్సి ఉంది. దర్శిలో మాత్రం బూచేపల్లికి దాదాపుగా ఖరారైనట్లేనని పార్టీ వర్గాల్లో స్పష్టత ఉంది. అక్కడ సిట్టింగు ఎమ్మెల్యేకు ఎక్కడ ప్రాధాన్యత ఇవ్వాలనే దానిపై తర్జనభర్జన సాగుతోంది. గిద్దలూరు, కనిగిరి, కూడా కీలకంగా ఉన్నాయి. ఇక్కడ వైసిపికి బలమైన సామాజికవర్గ నేతలు గట్టిగా అభ్యర్దులను మార్చాలని పట్టుపడుతున్నాయి. ఈ రెండు నియోజకవర్గాల్లో గతంలో సామాజిక ప్రాధాన్యతల్లోనే వాళ్లకు టిక్కెట్లు ఇచ్చారు. ఇప్పుడు ఆ ప్రాధాన్యం అలాగే ఉంటుందా? లేక మార్పులు జరుగుతాయా? అనేదీ చూడాలి. గిద్దలూరులో టిక్కెట్టు కోసం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కూడా దృష్టి సారించారు. వైపాలెంలోనూ బలమైన సామాజికవర్గం తిరుగుబాటు వల్లనే మంత్రిని కొండపికి మార్చారనే చర్చ నడుస్తోంది. అభ్యర్థుల ఎంపిక, మార్పులలో తన పాత్ర లేనందున మాజీ మంత్రి బాలినేని కూడా అధిష్టానంపై అసంతృప్తిగానే ఉన్నారు. ఆయనపైనా రాజకీయంగా పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. గిద్దలూరులో పోటీచేయాలని అక్కడ బలమైన సామాజికవర్గ నేతలు బాలినేనిని అడుగుతున్నారు. ఇది కూడా చర్చలోకి వచ్చింది. జిల్లా నేతలతో చర్చించకుండా ఏకపక్షంగా అధిష్టానం తీసుకున్న మార్పుల వ్యవహారం పార్టీలో అంతర్గత సంక్షోభానికే దారితీసింది.

ఆశాలపై ఒత్తిడి చేస్తే ఊరుకోం..

(మొదటిపేజీ తరువాయి)

శాంతకుమారి, దుర్గ, ఆశాజ్యోతి, ఏసమ్మ, బుజ్జి, నిర్మల పాల్గొన్నారు.

ఉద్యమం ఉధృతం

ఒంగోలు కలెక్టరేట్: ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆవావర్కర్స్ యూనియన్ నేతలు హెచ్చరించారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద 36 గంటల ధర్నా చేపట్టిన సంగతి తెలిసిందే. రెండో రోజు ధర్నా కార్యక్రమానికి ఆశావర్కర్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు పరిశుద్ధం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కల్పన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలతకు వినతిపత్రం అందజేశారు. ధర్నా కార్యక్రమానికి డెయిరీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు సిహెచ్ రాంబాబు, ఆల్ పెన్షనర్స్ యూనియన్ నాయకులు జి శేషయ్య, ఎల్‌ఐసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పారా శ్రీనివాసరావు, పిటిడిఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు ఎం.అయ్యపరెడ్డి, మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ జిల్లా నాయకులు చిరంజీవి, మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ రాష్ట్ర నాయకులు తాళ్లూరు వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్ యూనియన్ జిల్లా నాయకులు శ్రీరామశ్రీనివాసరావు, ఐఎన్‌టి యుసి నాయకులు శ్రీపతి సురేష్ సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపా ధ్యక్షులు జివి కొండారెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు జి. శ్రీనివాసులు, పల్లాపల్లి ఆంజనేయులు, దామా శ్రీనివాసులు, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రమాదేవి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బాబ్జీ మృతికి సంతాపం

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కామ్రేడ్ షేక్ సాబ్జీ అకాల మృతి పట్ల యుటిఎఫ్ మండల నాయకులు సంతాపం తెలిపారు. స్థానిక వడ్డెపాలెం ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.వెంకట్రావు, షేక్ బాదుషా, జిల్లా కార్యదర్శి సురేష్, గుంటిమడుగు శ్రీనివాసరాజు, ఇర్ల కొండయ్య, వెంకట్రామయ్య, సాంబశివరావు, నాగేంద్రరావు, కుండా వెంకటేశ్వర్లు, హస్తి వీరాంజనేయులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు దీప్తి ప్రవీణ్, సిఆర్‌పిలు, ఐఇఆర్‌టిలు పాల్గొన్నారు. **చీమకుర్తి :** ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక పక్షాన నిలిచి ప్రశ్నించే ఎమ్మెల్సీ షేక్ షాబ్జీ గొంతుక మూగబోయిందని చీమకుర్తి మండల యుటిఎఫ్ అధ్యక్ష,కార్యదర్శులు ఎస్‌కె. అక్బర్, చలువాది శ్రీనివాసరావు,కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు తెలిపారు. యుటిఎఫ్ పూర్వ అధ్యక్షుడు ,పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ షాబ్జీ పశ్చిమగోదావరి జిల్లా ఉండి వద్ద రోడ్డు ప్రమాదంలో శుక్రవారం మృతి చెందారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బాజ్జీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఉక్కుపాదం మోపినా..ఉక్కు సంకల్పంతో..

(మొదటిపేజీ తరువాయి)

లేకుండా అక్కడే గడుపుతున్నారు. గ్రామాల్లో ఒక్క అంగన్‌వాడీ కూడా కనిపించడం లేదు. తమకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలనే ఏకైక డిమాండ్‌తోనే అంగన్ వాడీలు సమ్మెలోకి దిగారు. ప్రభుత్వం ఏమాత్రం కరుణించలేదు. వైసిపి ప్రజాప్రతినిధులకూ పట్టలేదు. ఎన్ని కల్లో ఇచ్చిన హామీని అమలు చేయించాలనే ఆలోచన వీరికి కూడా లేదు. ఇచ్చిన హామీని అమలు చేయకపోతే ఎన్నికల్లో నష్టపోతామనే భయం కూడా లేకపోగా అంగన్‌వాడీలపైనే దౌర్జన్యాలకు దిగుతున్నారు. శుక్రవారం నాటికి నాలుగో రోజుకు సమ్మె చేరింది. ఒంగోలు, కనిగిరి, మార్కాపురం, దర్శి, గిద్దలూరు, వైపాలెం, కొండపి, సంతనూతలపాడు ఇలా అన్ని నియోజకవర్గాల్లో అంగన్‌వాడీలు సమ్మెలో ఉన్నారు. 13 ప్రాజెక్టు కార్యాలయాల వద్ద శిబిరాలను ఏర్పాటు చేసుకొని ఆందోళన చేపట్టారు. శుక్రవారం నాడు అన్ని మండల కార్యాలయాలకు ర్యాలీగా వెళ్లి తహశీల్దార్లకు అర్జీలు ఇచ్చారు. కేంద్రాల తలుపులు పగలగొట్టడంపై నిరసన వ్యక్తం చేశారు.

అధికారులతో అంగన్‌వాడీల వాగ్వాదం

బాపట్ల: సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించేది లేదని అంగన్‌వాడీలు స్పష్టం చేశారు. బాపట్ల పట్టణం అక్బర్‌పేట అంగన్వాడీ కేంద్రం తలుపుల తాళాలను మున్సిపల్ అధికారులు పోలీసులు దగ్గరుండి శుక్రవారం పగలగొట్టించారు. బాపట్ల పట్టణ సీఐ శ్రీనివాసులు, ఎస్‌ఐలు రఫీ, సింగయ్యల సమక్షంలో మున్సిపల్ కమిషనర్ ఏ.భానుప్రతాప్ తమ సిబ్బందితో అంగన్వాడీ కేంద్రం తాళాలను పగలగొట్టించారు. విషయం తెలుసుకున్న అంగన్వాడీ కార్యకర్తలు అక్బర్‌పేట అంగన్వాడీ కేంద్రానికి చేరుకొన్నారు. అంగన్వాడి కేంద్రం తాళాలు పగలకొట్టడంపై అధికారులతో అంగన్‌వాడీలు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్‌తో కలిసి వాగ్వివాదానికి దిగారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకే కేంద్రాల తాళాలు పగలగొట్టినట్లు కమిషనర్ తెలిపారు. దీంతో అంగన్వాడీలు కొద్దిసేపు అంగన్వాడీ కేంద్రం వద్ద నిరసన తెలిపారు. అంతకుముందు అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య మాట్లాడుతూ అంగన్వాడీల వేతనాల పెంపుదల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అబద్ధపు ప్రచారం చేసి పబ్బం గడుపుకుంటోందన్నారు. అంగన్వాడీల యూనియన్ బాపట్ల నియోజకవర్గ అధ్యక్షులు శైలశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు సమ్మె విరమించేది లేదన్నారు. సమ్మె చేస్తున్న అంగన్వాడీలు సమ్మె శిబిరం వద్దే వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. అంగన్వాడీ కార్యకర్తలకు చేస్తున్న సమ్మెకు మద్దతు ప్రకటిస్తూ సిపిఐ నాయకులు జెబీ శ్రీధర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ బాపట్ల యూనియన్ నాయకులు హేమలత, సీత, గీత, శేషు కుమారి, శ్రీలత, వసంత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒంగోలులో అంగన్‌వాడీల ర్యాలీ

ఒంగోలు కలెక్టరేట్: పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఒంగోలు ఐసిడిఎస్ పీడీ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె నాలుగో రోజుకి చేరుకుంది. కార్యక్రమానికి యూనియన్ నగర నాయకులు సిహెచ్ జ్యోతి అధ్యక్షత వహించారు. సమ్మెను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అయ్యప్ప రెడ్డి, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అత్తింటి శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి జరిగే పోరాటానికి ప్రత్యక్షంగా మద్దతు ఉంటుందని తెలియజేశారు. అనంతరం సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు మాట్లాడారు.

తాళాలు పగులగొట్టిన వారిపై చర్యలు తీసుకోండి

అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఒంగోలు డిప్యూటీ తహశీల్దార్‌కి ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నేతలు అర్జీ ఇచ్చారు. అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐసిడిఎస్ పీడీ కార్యాలయం నుంచి ఒంగోలు తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అంగన్‌వాడీలు నల్ల చీరలు ధరించి ర్యాలీలో పాల్గొనటం గమనార్హం. కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి మహేష్, యూనియన్ నగర కార్యదర్శి కెవి సుబ్బమ్మ, ప్రశాంతి, హేమీమా, పద్మ, శేషమ్మ, నిర్మల, శ్రీదేవి, జయ శ్రీ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, "VENNA NAGAMMA"(OLD NAME) W/o.KOLAGATLA VENKATA NARAYANA REDDY R/oesident of D.No.4-61B, Main Bazar,Tarlupadu Village and Mandal, Prakasam District, A.P.,Pin:523332. India, have changed my name to "KOLAGATLA NAGA LAKSHMI" (New Name) W/o.KOLAGATLA VENKATA NARAYANA REDDY Hence forth I will be known as "KOLAGATLA NAGA LAKSHMI" Will be applicable for all purposes.

CHANGE OF NAME & DOB

I Ex.armyno. 2588068W, Ex. sep, KANCHARLA CHENNARED-DY, H.No.262, Ramnagar, 5th line, Ongole Town,post and mandal, Prakasam district, pin. 523001, (A.P).do here by Declare that Changed my wife name from "K.LAKSH-MI DEVI" to "KANCHARLA LAKSH-MI DEVI "and DOB.01-01-1963.due to variation of my name and date of birth in the army and civi documents.vide affidavit sworn before public notary dated.14-12-2023.

CHANGE OF NAME & DOB

I Ex.armyno. 2588068W, Ex. sep,KANCHARLA CHENNAREDDY, H.No.262,Ramnagar,5th line,Ongole Town,Post and Mandal,Prakasam District,Pin.523001,(A.P).do here by declare that changed my name from "KAUCHERLA CHENNA REDDY" to "KANCHARLA CHENNA REDDY" and DOB.01-08-1962.due to variation of my name and date of birth in the army and civi documents.vide affidavit sworn before public notary dated.14-12-2023.

మహారాజశ్రీఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఒంగోలు

IA No : 582/2023

ఇన్

OS No: 79/2023

యం.శ్రీమన్నారాయణ ...వాది

మరియు

కాకాని రామకృష్ణ ...ప్రతివాది

నోటీసు

To

కాకాని రామకృష్ణ, తండ్రి వెంకటసుబ్బయ్య

కుంకులమర్రు గ్రామం, కారంచేడు మండలం

బాపట్ల జిల్లా (పాత ప్రకాశం జిల్లా)

పై నెంబర్ దావా లో మీకు నోటీసు పంపించిననూ మీరునోటీసు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ నోటీసు నిమిత్తమై కోర్టు వారు తేదీ : 19-12-2023 కు వాయిదా వేసి ఉన్నారు ఆ రోజున మీరు ఉదయం 10:30 కి పై కోర్టులో హాజరు కావలసి ఉన్నది లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని తెలియజేయడ మైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు

తేది : 15.12.2023 ఇట్లు

దేనువకొండ శ్రీనివాసమూర్తి

వాది తరపు అద్వకేట్

ఒంగోలు

సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులైజేషన్, వేతనాల పెంపు, బకాయి వేతనాలు తదితర సమస్యలు పరిష్కారం కోరుతూ ఈ నెల 20ను సమ్మె నిర్వహించనున్నట్లు సమగ్ర శిక్ష ఉద్యోగులు తెలిపారు. ఈ మేరకు ఎంఇఓ మస్తాన్ నాయక్‌కు శుక్రవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు. **కంభం రూరల్ :** సమస్యల పరిష్కారం కోసం సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఈనెల 16 నుంచి 19 వరకు పెన్ డౌన్ నిర్వహించనున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ మేరకు ఎంఇఓకు శుక్రవారం నోటీసు అందజేశారు.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 36/2022

దర్శి నారాయణ ...... వాది

వర్సెస్

మంచికంటి వెంకట రంగ సుబ్బరాయుడు..ప్రతివాది

టు,

మంచికంటి వెంకట రంగ సుబ్బరాయుడు

తండ్రి: శ్రీనివాసులు, అలియాస్ శ్రీనివాసరావు

వ్యాపారం, ఇంటి నెం: 6-41, నక్కావారి వీధి,

బేస్తవారిపేట గ్రామం మరియు మండలం.

పై నెంబరు దావాను వాది ప్రతివాది పైన వాదికి రావలసిన ప్రామిసరి నోటు బాకీని వసూలు చేసుకొను నిమిత్తం దావాను వాది దాఖలు చేసి ఉన్నారు. ఈ దావా నందు ప్రతివాదికి కోర్టు వారు ఎన్ని పర్యాయములు దావా సమనులు పంపిననూ తీసుకొనకుండా తప్పించుకుని తిరుగుచున్నారు. కావున కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా దావా సమనులు జారీ చేయమిన ఆర్డర్ వేసియున్నారు. కావున ఎవ్వరికైనా అభ్యంతరములు ఉన్నయెడల తేదీ: 28-12-2023న ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున విమర్శ చేసి తీర్మానించ బడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 28-12-2023

ఆర్.వి.నాగేశ్వరశాస్త్రి

అద్వకేట్, మార్కాపురం

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు శేరిలింగంపల్లి మండలం, హైదరాబాదు కాపుర నివాసి బచ్చు గోపాలక్రిష్ణ, తండ్రి వీరనారాయణమూర్తి గారి భోగట్టాపై యావన్మంది ప్రజానీకానికి

ఈ దిగువ షెడ్యూల్లో వివరించిన ఆస్తి నా క్లయింటు స్వాధీన హక్కు అనుభవంలో ఉన్నది. సదరాస్థికి సంబంధించిన లింకు డాక్యుమెంట్ తేది:18-12-2019 గల రంగారెడ్డి, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, దస్తావేజు నెంబరు 21696/2019 గల క్రయ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు ఒరిజనలు నా క్లయింటు తేది: 10-12-2023 ఉదయం సుమారు 11.00 గంటల సమయంలో బేస్తవారిపేట బస్టాండ్ వద్ద పోగొట్టుకొనినారు. సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికినయెడల దానిని నా క్లయింట్కు అందజేయవలసినదిగా కోరడమైనది. సదరు ఆస్తిని బ్యాంకులలో తాకట్టు పెట్టుటకు నా క్లయింటు ప్రతిపాదించియున్నారు. కావున సదరాస్థిపై వేరే ఎవరికైనా ఎట్టి హక్కు గాను, ఆసక్తి గాని ఉన్నయెడల అట్టి వారు ఈ నోటీసు ప్రచురించబడిన 7(ఏడు) దినములలోగా వారి యొక్క ఆక్షేపణలను నాకు తెలియజేయవలయును. లేనియెడల సదరు ఆస్తిపై వేరేవరికి ఎట్టి హక్కులు లేవనియున్న మరియు సదరు ఆస్తిని నా క్లయింటు తాకట్టు పెట్టుటకు ఎవ్వరికి ఎట్టి అభ్యంతరములు లేవని భావించబడునని ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూల్:- తెలంగాణా రాష్ట్రము, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, సర్వేనెంబరు 76, అహెూబిలం అపార్ట్మెంట్స్, జి-1, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెంబరు 11, 1115.39 చదరపు అడుగులు.

పి.బాలరంగారెడ్డి,

బి.ఎస్.సి, బి.ఎల్.

అద్వకేట్,మార్కాపురం

సెల్ నెం.9440250869

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలో ఈనెల 18న గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సెమీ కిస్మస్ వేడుకలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంబటి వీరారెడ్డి, భట్టు సుధాకర్‌రెడ్డి, షేక్ మాబు, చంటి, శేషాద్రి, చెన్నారెడ్డి, ఈదర మల్లయ్య, బాషా, రసూల్, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం సమీపంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలుర పాఠశాల ఆవరణలో శనివారం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ కమిటి కన్వీనర్ మారుబోయిన వెంకటరెడ్డి శుక్రవారం తెలిపారు. అండర్-14, అండర్-16 బాల బాలికలకు వేరువేరుగా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. పోటీలలో ఎంపికైన క్రీడాకారులు 2024 జనవరిలో గుజరాత్‌లో నిర్వహిస్తున్న జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌లో పాల్గొంటారని తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - బేస్తవారిపేట

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో 242 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యశిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల పరిధిలోని గొట్లగట్టు జడ్‌పి హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు సత్యసాయి ట్రస్టు ఆధ్వరయంలో ఆచార్య దేవోభవ అనే అంశంపై శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు సత్యసాయి శివ కోఆర్డినేటర్ కశెట్టి బిక్షం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి కమిటీ సభ్యుడు ఈర్ల బాలవెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం మండల సెక్రటరీ చిత్రాలు శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

17 నుంచి ధనుర్మాస వేడుకలు

ప్రజాశక్తి-చీమకుర్తి

ఈనెల 17 నుంచి జనవరి 14 వరకూ హరిహరక్షేత్రంలో ధనుర్మాస వేడుకలు నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మిపద్మావతి, టిటిడి బోర్డు సభ్యులు శిద్దా సుధీర్‌కుమార్, శృతి దంపతులు తెలిపారు. ఈనెల 21న తిరుప్పావడ సేవ, 28న మహా సుదర్శనయాగం, జనవరి 14న గోదాదేవి కల్యాణం, 29న పదహారురోజుల పండుగ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శిద్దా వెంకటేశ్వర్లు వెంకటసుబ్బమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

శీలం రాముకు సత్కారం

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైసిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి శీలం రాము, వైసిపి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డిను వైసిపి నాయకులు శుక్రవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చుక్కా కిరణ్‌కుమార్, చొప్పర వెంకన్న, సుదర్శి వెంకట్రావు, కొక్కిలిగడ్డ హనుమంతరావు పాల్గొన్నారు.

జేఏసీ అధ్యక్షుడిగా హరిబాబు

ప్రజాశక్తి-కొండపి

కొండపి సిఆర్‌ఎంటిగా పని చేస్తున్న మేళం హరిబాబు సమగ్రశిక్ష అభియాన్ జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడి ఏక గ్రీవంగా ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ తాను జెఎసి అధ్యక్షుడిగా ఎన్ను కొనేందుకు సహకరించిన ప్రతిఒక్కరికి దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా హరిబాబుకు సమగ్ర శిక్ష అభియాన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

ప్రజాశక్తి-కొత్తపట్నం

వివాహిత అనుమానాస్పదస్థితిలో మృతి చెందిందిన ఘటన మండల పరిధిలోని ఈతముక్కల గ్రామంలో శుక్రవారం వెలుగుచూసింది. స్థానికుల కథనం ప్రకారం... ఈతముక్కల చెంచు పాపాయిపాలెం గ్రామానికి చెందిన కొండూరి రమణమ్మ (33) స్థానిక అనురాధ హెచరీలో పనిచేస్తూ జీవనం సాగిస్తుంది. మృతురాలికి ఇద్దరు సంతానం ఉన్నారు. అయితే ఈనెల 12న రోజూలాగే హెచరీలో పనికి వెళ్లింది. సాయంత్రం తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆమె తల్లిదండ్రులు కొత్త పట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి రమణమ్మ ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఈ క్రమంలో రాజుపాలెం, చెంచు పాపాయపాలెం మధ్యలో బీచ్ వద్ద దుర్గంధం వస్తుండతో గొర్రె కాపరులు అటువైపు వెళ్లి పరిశీలించారు. అక్కడ మృతదేహం కనిపించింది. ఈ విషయం గురించి స్థానికులకు సమాచారం అందించారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.గ్రామస్తులు, కుటుంబ సభ్యులు మృతదేహం రమణమ్మదిగా నిర్ధారించారు. కొత్తపట్నం ఎస్ఐ సాంబశివరావు మతదేహం ఘటనా స్థలాన్ని పరిశీలించి జిల్లా అధికారులకు సమాచారం అందించారు. ఎఎస్‌పి, డి ఎస్‌పి నారాయణస్వామి రెడ్డి, ఒంగోలు టూటౌన్ సిఐ జగదీష్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ కు తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'కారు చోరీ'ని ఛేదించిన పోలీసులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం మూలగుంటపాడుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త నేలపాటి బాల శంకర్ బాబుకు చెందిన కారు శుక్రవారం తెల్లవారుజామున చోరీకి గురైంది. దీంతో బాలశంకర్ టి.శ్రీరామ్‌కు సమాచారం అందించారు. స్పందించిన ఎస్ఐ టి.శ్రీరామ్ నెల్లూరు, ప్రకాశం జిల్లాల పోలీసులను అప్రమత్తం చేశారు. హైవే మొబైల్ వాహనాలు, హైవే పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఈ క్రమంలో కారు యజమాని శంకర్ బాబు సెల్‌కు టంగుటూరు టోల్ గేట్ వద్ద పాస్‌ట్రాక్ ద్వారా నగదు కట్ అయినట్లు మెసేజ్ వచ్చింది. ఈ విషయం గురించి ఎస్ఐకు సమాచారం అందించాడు. మద్దిపాడు మండలం గుళ్లాపల్లి గ్రోత్ సెంటర్ వద్ద జాయతీ రహదారిపై పోలీసులు కేడ్లు అడ్డంపెట్టి అటుగా వచ్చిన కారును స్వాధీనం చేసుకున్నారు. కారు తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని మద్దిపాడు పోలీస్ స్టేషన్‌కు తరలిసంచారు. నిందితుడు నెల్లూరు జిల్లాకు చెందిన యువకుడిగా గుర్తించి పోలీసులు విచారిస్తున్నారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేసి కారు దొంగను చేజింగ్ చేసి పట్టుకున్న ఎస్ఐటి శ్రీరామ్, పోలీసు సిబ్బందిన పలువురు అభినందించారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న కారు

సమస్యల పరిష్కారానికే స్పందన : జేసీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు తెలిపారు. పెద్దదోర్నాలలోని బొగ్గరపు వారి కల్యాణ మండపంలో శుక్రవారం ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రజలకు అనేక వ్యయ ప్రయాసాలకోర్చి సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రమైన ఒంగోలుకు రానవసరం లేదన్నారు. తామే ఇక్కడికి వచ్చి సమస్యలు పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారులతో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మండల స్థాయిలోనే సమస్యలను గడువులోపు పరిష్కరించాలని ఆదేశించారు. బాధితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి నిరుపేదలకు భూములు పంపిణీ చేయాలని, తుపాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు మెరుగైన పునరావాస ప్యాకేజీ కల్పించాలని కోరుతూ అర్జీ అందజేశారు. మొత్తం 320 మంది వివిధ సమస్యలపై అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, తహశీల్దారు వేణుగోపాల్, ఎంపిడిఒ నాసర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న జేసీ

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-మార్కాపురం

తపాలా శాఖలో ఉద్యోగుల సమ్మె కొనసాగుతోంది. శుక్రవారం నాటికి నాల్గవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో కేంద్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. మొండి వైఖరి వీడకపోతే పోరాటాన్ని ఎందాకైనా తీసుకెళతామని హెచ్చరించారు. చాలీ చాలని జీతాలతో పని చేస్తున్నట్లు తెలిపారు. తపాలా శాఖలో పనిచేసే వారంతా ఆర్థికంగా చితికిపోయారన్నారు. ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేక్స్ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో హెడ్ పోస్టు మాస్టర్ షేక్ సుభానీ, ఆ సంఘం డివిజన్ అధ్యక్షులు బాలఅంకయ్య, కార్యదర్శి డి.నారాయణరెడ్డి, కోశాధికారి ఆర్ కొండయ్య, సహాయ కార్యదర్శి డి.మీరావలి తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలో పోస్టల్ ఉద్యోగులు

అదుపుతప్పి ఆటో బోల్తా..

వ్యక్తి మృతి, నలుగురికి గాయాలు

అద్దంకి : ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టిన ఘటనలో ఓ యువకుడు మృతిచెందాడు. మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని చక్రాయపాలెం సమీపంలో నామ్ ఎక్స్‌ప్రెస్‌వే రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... ఐదుగురు వ్యక్తులు తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ నుంచి నెల్లూరు జిల్లా కందుకూరు మినీ ఆటోలో వెళ్తున్నారు. ఘటనా స్థలం వద్దకు వచ్చేసరికి ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టింది. దీంతో కె.లింగం (38) మృతిచెందాడు. నలుగురికి గాయాలయ్యాయి. స్థానిక పోలీసుటు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయంలో హుండీ చోరీ

కొండపి : కొండపి- కట్టావారిపాలెం గ్రామాల మధ్యలో ఉన్న అయ్యప్పస్వామి దేవస్థానంలోని హుండీ చోరీ గురైనట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యుల వివరాల ప్రకారం... ప్రతిరోజూ లాగే శుక్రవారం ఉదయం ఆలయ పూజారి గుడి వద్దకు వచ్చాడు. ఆలయంలోని హుండీ కనిపించలేదు. దీంతో పూజారి ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం అందించాడు. ఆలయ కమిటీ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. హుండీలో సుమారు రూ.60 వేల నగదు ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాల ఏర్పాటుకు కృషి

సిఎస్.పురం : అటవీ ప్రాంతంలోని మైలిచర్ల గ్రామంలో పాఠశాల ఏర్పాటుకు తన వంతు కషి చేస్తానని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు షేక్ గౌస్ తెలిపారు. మైలచర్ల గ్రామాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. తమ గ్రామంలో పాఠశాల లేదని దీంతో పిల్లలు చదువు కొనేందుకు అవకాశం లేక పశువుల కాపరులుగా మారుతున్నట్లు గ్రామస్తులు తన ఎదుట వాపోయినట్లు తెలిపారు. గ్రామంలో చదువుకొనే అవకాశం కలిగిన 20 మంది పిల్లలను గుర్తించినట్లు తెలిపారు. మైలచర్లలో పాఠశాల ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు గతంలో వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. పాఠశాల ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాన్ని పరిశీలించినట్లు ఆయన తెలిపారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

వైసిపి పాలనలో బాదుడు : స్వామి

ప్రజాశక్తి - శింగరాయకొండ

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం జగన్మోహన్‌రెడ్డి వ్యాపారులపై బాధుడే బాదుడు కార్యక్రమం చేపట్టి మోసం చేశారని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని హనుమాన్ నగర్ పొట్టి శ్రీరాములు వీధి, రైల్వే రోడ్డులో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వ్యాపారులపై జిఎస్‌టి భారం మోపినట్లు తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జిఎస్‌సి స్టేట్ టాక్స్, విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని తెలిపారు. చీమకుర్తి కృష్ణ, కూనపు రెడ్డి వెంకట సుబ్బారావు, ఇమ్మడిశెట్టి రామారావు, సుబ్బారావు, సుదర్శి ప్రసాదరావు కోటా శ్రీనివాసులు, విజయ్ కుమార్, మధు సుబ్బారావు తెలుగు యువత అధ్యక్షుడు షేక్ సనావుల్లా పాల్గొన్నారు.

నియంతృత్వ ధోరణి పనికిరాదు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఎంఎల్ఏ ఏలూరి

అంగన్వాడీల ఉద్యమాన్ని అణచి వేసేలా వైసిపి ప్రభుత్వం వ్యవహరించడం నిరంకుశ వైఖరికి, నియంత పాలనకు ప్రత్యక్ష నిదర్శనమని టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. అంగన్వాడీలు గత 4రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు ఎన్నికల సమయంలో అమలు కాని హామీలు ఇచ్చి ఇప్పుడు నియంతృత్వ ధోరణి అవలంబిస్తుండటం పట్ల ఆయన మండిపడ్డారు.

రైతులతో మాట్లాడుతున్న టిడిపి ఇన్ఛార్జి కొండయ్య

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

టిడిపి ఇన్ఛార్జి ఎంఎం కొండయ్య

ప్రజాశక్తి - వేటపాలెం

మిచాంగ్ తుఫాను కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య కోరారు. మండలంలోని పందిళ్లపల్లి, బచ్చులవారిపాలెం, అక్కాయపాలెం, కొత్తపేట గ్రామాల్లో నష్టానికి గురైన పంట పొలాలను పరిశీలించారు. రైతులను పరామర్శించారు. రైతులు తమను ఇప్పటివరకు పలకరించిన నాధుడు లేడని ఆయన ఎదుట గోడు వెళ్ళబోసుకున్నారు. తమ కష్టాన్ని ప్రభుత్వానికి విన్నవించి పరిహారం అందే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు. చంద్రబాబు ఆదేశాల మేరకు తాము పంటల పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రభుత్వం ఆదుకోకపోతే టిడిపి అధికారంలో రాగానే జరిగిన నష్టాన్ని పూడ్చడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు నేపాలి సుబ్బారావు, యర్రాకుల ప్రసాద్, అడక స్వాములు, నేతాని ఉమామహేశ్వరరావు, షేక్ యాసిన్, షేక్ సుభాని, నాసిక వీరభద్రయ్య, చీరాల పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, వేటపాలెం అధ్యక్షుడు బొగ్గుల పార్థసారథి, చంద్ర, నరాల తిరుపతరాయుడు, పలగొర్ల మస్తాన్‌రావు, కుంచాల రామాంజనేయులు, నర్రా తిరపతయ్య, కౌత్రపు జనార్ధనరావు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న వైసిపి అధ్యక్షులు బాబ్జి, మనోహర్

వైసిపిలో అందరికీ సమన్యాయం

ప్రజాశక్తి - చీరాల

క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర కమిటీ జోనల్ ఇన్చార్జిగా పట్టెం డేవిడ్ మనోహర్, మైనారిటీ రాష్ట్ర సెక్రటరీ మోపర్తి మేరిఉమన్ సరళను నియమించారు. ఈ సందర్భంగా దండుబాటలో అభినందన సభ ఏర్పాటు చేశారు. మనోహర్‌ను పలువురిని శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేశారు. మనోహర్ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డికి, వైసీపీ ఇంఛార్జి కరణం వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. వైసిపి పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జీ, తాడివలస దేవరాజు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రూప, సుమ, పాస్టర్ రాజేష్, పట్టెం డేవిడ్ రాజు, పట్టెం చక్రవర్తి, డాక్టర్ శ్యామ్యూల్, పాస్టర్ విలియం, పెర్లి నాని, డాక్టర్ ఆగస్టిన్, సన్నీ పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు అంతరాయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు, పెదపులివరు విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు కోత విధిస్తున్నట్లు ఏఈ ఏడుకొండలు తెలిపారు.

అంగన్‌వాడీల

పోరాటం ఉధృతం

ప్రజాశక్తి - పంగులూరు

న్యాయమైన డిమాండ్ల సాధనకై నిరవధిక అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారంకు నాలుగవ రోజు చేరింది. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీలు మాట్లాడుతూ న్యాయమైన తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ప్రభుత్వం ఎంత భయ పెట్టినా ఆగేది లేదని చెప్పారు. కోటపాడు, ముప్పవరం, బైటమంజులూరు, రామకూ రు, మరికొన్ని గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారా పగలగొట్టిచ్చారని, తమ సమ్మెను భగ్నం చేయాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

యద్దనపూడి : స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు నిరవధిక సమ్మె సందర్భంగా ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీ సిబ్బంది నల్ల చీరలు ధరించి మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల హనుమంతరావు మాట్లాడారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అంగన్వాడీల కోర్కెలు తీర్చాలని డిమాండ్ చేశాడు. బెదిరింపు ధోరణి మానుకోవాలని హెచ్చరించారు. ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు జ్యోత్స్న, ఝాన్సీ, రామాదేవి, రేవతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

కొల్లూరు : అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, ఇతర సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం కొనసాగించారు. అంగన్‌వాడీల సమ్మెకు తెలుగు యువత అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్ మద్దతు ప్రకటించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. సిపిఎం నాయకులు బి సుబ్బారావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అద్దంకి : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకురాలు జి శారద, సిపిఎం కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించకుండా బెదిరింపు ధోరణికి పాల్పడటం మానుకోవాలని హెచ్చరించారు. సమ్మెకు ఎపీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ ఐక్యవేదిక, ఇతర ప్రజాసంఘాలు శుక్రవారం మద్దత్తు తెలిపారు. ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు, అంకం నాగరాజు, చెన్నుపల్లి నాగేశ్వరావు, బిఎస్పి కన్వీనర్ మందా జోసెఫ్, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నక్కా కాంతారావు, ఎంఆర్పిసి అధ్యక్షులు చక్రవర్తి, కొమ్మాలపాటి బుజ్జిబాబు, జనరాజుపల్లి ప్రభాకర్ పాల్గొన్నారు.

కారంచేడు : అంగన్వాడీలు నల్ల చీరలు ధరించి నల్ల కండవాలతో నిరసన తెలిపారు. సమ్మె పరిష్కరించకుండా రెవెన్యూ, పోలీస్ సహకారంతో బలవంతంగా తాళాలు పగలగొట్టి సెంటర్లు నడపాలని అకోవడం సిగ్గుచేటని సిఐటియు నాయకులు పి కొండయ్య అన్నారు. ధర్నా శిభిరం వద్దనే మద్యాహ్న భోజనం చేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాయి పద్మ మద్దతు తెలిపారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ షాబ్జి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా శిభిరం వద్దనే సంతాపం ప్రకటించారు.

చీరాల : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి ఇన్చార్జి కొండయ్య అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీల నిరసన దీక్షలకు ఆయన మద్దతు ప్రకటించారు. సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ బాబురావు, ఎం వసంతరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టడం దుర్మార్గమైన చర్యని అన్నారు. సచివాలయం సిబ్బంది తీరుపై యూనియన్, సిఐటియు నాయకులు ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి రేఖ ఎలిజిబెత్, సుజీవన, జ్యోతి, సులోచన, శిరీష, పద్మ పాల్గొన్నారు.

పర్చూరు : స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు ధర్నా చేశారు. కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. 4రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా లేదని సిఐటియు నాయకులు కె శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో ఐ వెంకటలక్ష్మి, టి రాణి, టి జోస్నా, పి శ్యామల, పి విజయలక్ష్మి, సిఐటియు ఎండి చిన్నదాసు పాల్గొన్నారు.

కొల్లూరులో అంగన్‌వాడీలకు టిడిపి నేతల మద్దతు

బల్లికురవ రూరల్ : స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడి కార్యకర్తలు పెద్ద ఎత్తున 4వ రోజు సమ్మె నిరాహార దీక్ష చేశారు. నక్క బొక్కలపాడు పంచాయతీలోని అంగన్వాడి సెంటర్ ధర్నా నిర్వహించారు. అంగన్వాడి సెంటర్ తాళాలు పగలకొట్టే ప్రయత్నాన్ని అంగన్వాడి కార్యకర్తలు అడ్డుకోవడంతో సచివాలయం సిబ్బంది వెనుతిరిగారు. గుంటుపల్లి పంచాయతీలోని మూడు అంగన్వాడి సెంటర్లను సచివాలయం సిబ్బంది, మహిళా పోలీస్, విఆర్ఓ, పంచాయతీ సెక్రెటరీ తాళాలు పగలగొట్టి తమ ఆధీనంలో తీసుకున్నారు.

ఇంకొల్లు రూరల్ : అంగన్‌వాడి కార్యకర్తల సమ్మె పరిష్కరించకుండా కేంద్రాల తాళాలు దౌర్జన్యంగా పగలకొట్టి నడుపుతామని అధికారులు ఏమిటని ప్రశ్నించారు. బెదిరింపులతో ఉధ్యమాన్ని అణచలేరని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగండ్ల వెంకట్రావు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు దేవమణి, అనురాధ, శ్రీదేవి, తులసి, లక్ష్మీ కుమారి, సంధ్య, ఎస్తేరు రాణి, దేవమ్మ, లత, పద్మావతి, కస్తూరి, సుధా పాల్గొన్నారు.

చెరుకుపల్లి : అంగన్వాడిల సమస్యలు పరిష్కరించకుండా వాలంటీర్ల చేత తాళాలు పగలగొట్టించి, అణచివేత ధోరణి అవలంబిస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మనిలాల్ అన్నారు. తహసిల్దార్ బి వెంకటేశ్వర్లుకు అంగన్వాడి కార్యకర్తలు వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు. నల్ల రిబ్బన్లతో నిరసనను వ్యక్తం చేశారు.

మేదరమెట్ల : అంగన్వాడీల సమ్మెకు టిడిపి మండల అధ్యక్షుడు జాగర్లమూడి జయకృష్ణ మద్దతుగా మాట్లాడుతూ వాగ్దానాలను నెరవేర్చలేని స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎటువంటి చర్యలకు పాల్పడిన భయపడకుండా సమస్య పరిష్కారం అయ్యేవరకు ధైర్యంగా పోరాడాలని చెప్పారు. కార్యక్రమంలో కారుసాల గురు బాబు, నాగేశ్వరరావు, దశరధ వై రవీంద్రబాబు పాల్గొన్నారు.

నిజాంపట్నం : అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలు కొట్టడం ప్రభుత్వ ప్రతీకార చర్యేనని సీఐటీయు నాయకులు ఎన్ శివశంకర్ అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడి కార్యకర్తలు చేస్తున్న సమ్మెలో భాగంగా 4రోజు నల్ల రిబ్బన్లు, నల్ల చీరలు కట్టుకుని నిరసన తెలిపారు. తాళాలు పగులగొట్టే పద్ధతి మానుకోవాలని తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉషా రాణీ, గాయత్రి పాల్గొన్నారు.

అమృతలూరు : అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె సందర్భంగా వేమూరులో టిడిపి నాయకులు, వేమూరు మార్కెట్ యార్డ్ మజీ చైర్మెన్ జొన్నలగడ్డ విజయబాబు, జనసేన ఇన్‌ఛార్జి ఉసా రాజేష్, చావలి సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు కిషోర్ అంగన్వాడీ సమ్మెకు మద్దతు ప్రకటించారు.

అమర్తలూరులో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

నగరం : మండలంలోని అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టడాని నిరసిస్తూ నల్ల చీరలతో సమ్మె శిబిరంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందోళన చేశారు. టిడిపి, జనసేన నాయకుల మద్దతు ప్రకటించారు. తాళాలు పగలగొట్టే పక్రియ మానుకోవాలని తహశీల్దారు, ఎంపీడీఒకు వినతి పత్రం అందజేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు కె రత్నకుమారి, నలిని పాల్గొన్నారు.

చిన్నగంజాం : అంగన్‌వాడీలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా సెంటర్ల తాళాలు పగలగొట్టడం హేయమైన చర్యని సిఐటియు జిల్లా కార్యదర్శి జి ప్రతాప్ కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అంగన్‌వాడీల ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. జెవివి రాష్ట్ర కార్యదర్శి కుర్ర రామారావు, యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ పాపారావు, యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకట రసూల్, శ్రీనివాసరావు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు ఏ హైమావతి, కె రంగనాయకమ్మ, యానాదమ్మ పాల్గొన్నారు.

రేపల్లె : అంగన్వాడి కార్యకర్తలు సమ్మెలో ఉంటే సమస్యలు పరిష్కరించకుండా అంగనవాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టడాని నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారంగా నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ ప్రభుత్వ తీరును ఖండించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని పద్ధతుల్లో బెదిరింపులకు పాల్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో వెంకట్రావు, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ, ప్రాజెక్ట్ కార్యదర్శి కె వాణి, నిర్మల, జ్యోతి, ఎన్ కృష్ణకుమారి, రజిని, శివలక్ష్మి, విజయలక్ష్మి, బేబీరాణి పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : అంగన్‌వాడిలను అణచివేయాలని చుస్తే పోరాటం ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు తాళ్లూరి రాణి, శ్యామల, రాజేశ్వరి, శాంతి, జ్యోతి అంగన్‌వాడి పాల్గొన్నారు. టిడిపి మహిళా మండలి అధ్యక్షురాలు ఉప్పుటూరి రమాదేవి ఆగ్రహం వ్యక్తం చేసారు. టిడిపి నాయకులు తొండెపు ఆదినారాయణ, రజాక్‌లతో కలిసి అంగన్వాడీ కార్యకర్తల సమ్మె మద్దతు తెలిపారు.

భట్టిప్రోలు : స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద జరిగే అంగన్‌వాడీల సమ్మెకు టిడిపి నాయకులు సాయిబాబా సంఘీభావం తెలిపారు. తాసిల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలి నిర్వహించారు. కార్యక్రమంలో సిటియు కార్యదర్శి జి సుధాకర్, ఎం సత్యనారాయణ, టిడిపి నాయకులు కరుణ శ్రీనివాసరావు, కుక్కల వెంకటేశ్వరరావు, కంభం సుధీర్, ఎడ్ల జయశీలరావు, సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

యద్దనపూడి : స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు నిరవధిక సమ్మె సందర్భంగా ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీ సిబ్బంది నల్ల చీరలు ధరించి మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల హనుమంతరావు మాట్లాడారు. డిమాండ్ల సాధన కోసం సమిష్టిగా పోరాడాలని అన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అంగన్వాడీల కోర్కెలు తీర్చాలని డిమాండ్ చేశాడు. బెదిరింపు ధోరణి మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు జ్యోత్స్న, ఝాన్సీ, రామాదేవి, రేవతి పాల్గొన్నారు.

కారంచేడులో ధర్నా శిభిరం వద్దనే భోజనాలు చేస్తున్న దృశ్యం

నల్ల చీరలతో అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి- కనిగిరి

సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నల్ల చీరలు ధరించి నిరసన తెలిపారు. అంగన్‌వాడీల నిరసనకు యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, టిడిపి నాయకులు, మహిళా సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు మీగడ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీల పట్ల నిరంకుశ వైఖరి అవలంబిస్తున్న సిఎం జగన్మోహన్ రెడ్డికి రాబోవు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కనీసం హక్కులను సాధించుకునేలా పోరాటం చేయడానికి కూడా లేకుండా దుర్మార్గపు చర్యలు చేపట్టడం దారుణం అన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసికేశవరావు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ 26వేలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎస్.సుజాత, మనోరంజిత, రజిని, సీత, రాజ్యలక్ష్మి నారాయణమ్మ అమల, అనిత, కవిత, భాగ్యలక్ష్మి, టిడిపి నాయకులు నంబుల వెంకటేశ్వర్లు, షేక్ ఫిరోజ్ , తమ్మినేని వెంకటరెడ్డి, ఐద్వా నాయకులు ఎస్కె. బషీరా, శాంత కుమారి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** అంగన్‌వాడీలకు అండగా ఉంటామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిన్‌బాబు తెలిపారు. అంగన్‌వాడీలు చేపట్టిన నాలుగో రోజు సమ్మెకు ఎరిక్షన్‌బాబు మద్దతు తెలిపి మాట్లాడారు. టిడిపి అధికారంలోకి రాగానే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టిన వారిపై కేసులు నమోదు చేయాలని కోరుతూ అంగన్‌వాడీలకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డికెఎం.రఫి, టిడిపి నాయకులు అంబటి వీరారెడ్డి, భట్టు సుధాకర్‌రెడ్డి, షేక్ మాబు, చంటి, శేషాద్రి, చెన్నారెడ్డి, ఈదర మల్లయ్య, బాషా, రసూల్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకట లక్ష్మి, భారతి, మేరీ, సుజాత, పార్వతి, ఆదిలక్ష్మి, సుబ్బమ్మ, భాగ్యలక్ష్మి, ఉమా, శ్రీలత, బీబీ, అమల, కుమారి, విశ్రాంతమ్మ, సుబ్బమ్మ పాల్గొన్నారు. **కొండపి :** సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు తహశీల్దారు కార్యాలయం వద్ద కళ్లకు నల్లరిబ్బన్ కట్టుకొని నిరసన తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కెజి. మస్తాన్ సంఘీబావం తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీలు సమ్మెలో ఉంటే కేంద్రాల తాళాలు పగులగొట్టడం సబబు కాదన్నారు. అనంతరం రెవెన్యూ కార్యాలయం వద్ద నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందచేశారు. అంగన్‌వాడీల సమ్మెకు జనసేన, ఆటోవర్కర్లు, యుటిఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.వందనం, రూబెన్ పాల్గొన్నారు. **సిఎస్ పురంరూరల్ :** దౌర్జన్యంగా ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే సహించేది లేదని సిఐటియు మండల కార్యదర్శి, అంగన్వాడీ కార్యకర్త సిహెచ్. రఫియా హెచ్చరించారు. సమ్మెలో భాగంగా తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దారు నాగుల్ మీరాకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు వెంకట లక్ష్మమ్మ, సహనాజ్, నారాయణమ్మ, పెద్దక్క, మాధవి, యుటిఎఫ్ మండల కార్యదర్శి షేక్ బాదుషా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **గిద్దలూరు రూరల్ :** సమ్మెలో భాగంగా తహశీల్దారు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు వంటా వార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. అంగన్‌వాడీ సమ్మెకు డివైఎఫ్ఐ గిద్దలూరు డివిజన్ మాజీ అధ్యక్షుడు సిహెచ్.ఎర్రా రెడ్డి, మెప్మా ఆర్‌పిలు మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.ఆవులయ్య, డి.థామస్ పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు సమ్మె నిర్వహించారు. అనంతరం నాగులుప్పలపాడు బస్టాండ్ నుంచి తహశీల్దారు కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. తహశీల్దారు సృజన్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జె. జయంతిబాబు, సిఐటియు నాయకులు టి.శ్రీకాంత్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు మారెడ్డి వెంకటసుబ్బమ్మ, ఈపూరి జయరాణి, ప్రమీల,కాకర్ల భవాని, రజనీ ,కల్యాణి, పాల్గొన్నారు. **దొనకొండ :** అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సజిఐటియు మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య డిమాండ్ చేశారు. సమ్మెలో అంగన్‌వాడీలు తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ సువర్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **వెలిగండ్ల :** అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టడం దారుణమని అంగన్‌వాడీ ప్రాజెక్టు నాయకురాలు సిహెచ్.రఫియా తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా తహశీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య, అంగన్‌వాడీల ప్రమీల, నాగేంద్రమ్మ, సలోమి, రెడ్డెం తిరుపతమ్మ, పెద్దక్క, అనురాధ, రేఖ, రమాదేవి, మల్లేశ్వరి, వెంకట లచ్చమ్మ పాల్గొన్నారు. **హనుమంతునిపాడు :** సమ్మెలో భాగంగా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారు ఉయ్యాల పుల్లారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు రాధమ్మ, ఆదిలక్ష్మి, పద్మజ, లలిత, సరస్వతి, మహాలక్ష్మి పాల్గొన్నారు. **మార్కాపురం రూరల్ :** సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీల ధర్నాకు కాంగ్రెస్‌పార్టీ నియోజక వర్గ సమన్వయకర్త సయ్యద్ జావిద్ అన్వర్ మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకట రామిరెడ్డి, సిపిఐ నియోజక కార్యదర్శి అందే నాసరయ్య, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్కె.కాసిం, సిఐటియు పట్టణ కార్యదర్శి రుబెన్, టి. రేణుక దేవి, వెంకటరత్నం, లలిత కుమారి, కె ప్రభావతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వెంకటరత్నం, రేణుక మాట్లాడారు. **పొదిలి :** అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ అన్నారు. సమ్మెలో భాగంగా తహశీల్దారు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడారు. అనంతరం తహశీల్దారు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.కోటేశ్వరావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు యం.శోభారాణి నాయకులు యస్.శారధ, లక్ష్మీదేవి, వెంకటమ్మ, షమీమ్, యల్లమ్మ పాల్గొన్నారు. **బేస్తవారిపేట :** అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ కోరారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, ఎఐటియుసి జిల్లా నాయకులు ఇబ్రహీం, సిఐటియు ఖమ్మం కన్వీనర్ ఎస్కే అన్వర్, 108 ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రవికుమార్, ఎంఆర్‌పిఎస్ నాయకులు శాలెం రాజు విజయ్ కుమార్ నాగరాజు పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ ఉద్యమాన్ని కొనసాగించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురాం తెలిపారు. అంగన్‌వాడీలకు చేపట్టిన సమ్మెకు రఘురాం శుక్రవారం మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు జివ్వాజు రాజు, సిఐటియు ఏరియా కో ఆర్డినేటర్ షేక్ అమీర్‌బాషా, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు నాగ మల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, సుబ్బలు, పి. సుభాషిణి, సిహెచ్.సునీత, అరుణ, కె. జయమ్మ, నాగరాజుకుమారి, సుబ్బులు పాల్గొన్నారు. **మద్దిపాడు :** సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దారు రజినీ కుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి నాతాని ధనలక్ష్మి, సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు, మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎన్.జయప్రద, రజిని, రాధా, ప్రమీల, ఆదిలక్ష్మి, మేరీ, ప్రభావతి, శారద, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

కనిగిరిలో మాట్లాడున్న యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు మీగడ వెంకటేశ్వరరెడ్డి

మార్కాపురంలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు,నాయకులు

అంగన్‌వాడీ కేంద్రాలు స్వాధీనం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలో 90 అంగన్‌వాడీ కేంద్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎంపిడిఒ నాగేశ్వర ప్రసాద్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలోని స్టాక్ కూడా స్వాధీన పరుచుకున్నట్లు ఆయన చెప్పారు. **కొండపి :** కొండపి మండలంలోని 57 అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను అధికారులు పగుగొట్టారు. స్టాక్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనకర్లపూడి అంగన్‌వాడీ కేంద్రం తాళాన్ని తహశీల్దారు ఆధ్వర్యంలో పగలగొట్టి స్టాక్‌ను సిబ్బందికి అప్పగించారు.

దొనకొండలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

సిఎస్‌పురంలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

రాస్తారోకో నిర్వహిస్తున్న వికలాంగులు

వికలాంగుల రాస్తారోకో

ప్రజాశక్తి- కొత్తపట్నం

తమ స్థలాల నుంచి ఇసుక తరలింపును ఆపాలని కోరుతూ వికలాంగులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని పాదర్తి గ్రామాల్లో వికలాంగులకు స్థలాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అయితే కొందరు ట్రాక్టర్ల యాజమానులు తమ స్థలాల నుంచి అక్రమం ఇసుక తరలిస్తున్నట్లు తెలిపారు. వికలాంగుల రాస్తారోకో గురించి సమాచారం తెలుసుకున్న ఎస్ఐ సాంబశివరావు ఫోన్‌లో మాట్లాడారు. సెచ్ అధికారులు సాయంతో ట్రాక్టర్ యజమానులతో మాట్లాడి వారిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్రమ మైనింగ్ కేసు వికలాంగుల 2016 చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో వికలాంగులు రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు సాయి జనార్ధన్, మధు నాంచార్లు ,శివయ్య, కాంతారావు ,కుమారి, లక్ష్మీనారాయణ ,రాఘవరావు తదితరలు పాల్గొన్నారు.

ఎంఎంసి చైర్మన్ సాల్మన్ రాజును అభినందిస్తున్న నాయకులు

ఎఎంసి చైర్మన్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి ఎఎంసి చైర్మన్‌గా ప్రముఖ న్యాయవాది చింతగుంట్ల సాల్మన్ రాజు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సాల్మన్‌రాజును ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపిపి దంతులూరి ప్రకాశం, వైసిపి నాయకులు తదితరులు సత్కరించి అభినందనలు తెలిపారు.


టిడిపిలో చేరిన వారిలో అశోక్‌రెడ్డి

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి- రాచర్ల

రాచర్ల మండలం, యడవల్లి గ్రామంలో టిడిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో భవనం పుల్లారెడ్డి, శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచి భవనం పేరమ్మ ,ఉప సర్పంచి ఇరగనబోయిన రంగలక్ష్మమ్మ , వార్డు మెంబర్లు గంగారపు శారద, కీర్తి లక్ష్మీదేవి, మంచికంటి లక్ష్మీదేవి, మట్టిమల్ల శారమ్మ, తోట వెంకటసుబ్బయ్య, రెడ్డెం కేశవరెడ్డి టిడిపిలో చేరారు. అశోక్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో టిడిపి రాచర్ల మండల అధ్యక్షుడు కటికే యోగానంద్ ,గిద్దలూరు జడ్‌పిటిసి బుడతా మధుసూదన్ యాదవ్, కడియం శేషగిరి, కుసుమాల మహానంది యాదవ్ ,దూదేకుల సయ్యద్ మియా తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన పొలాలను పరిశీలిస్తున్న ఎఒ సుబ్బారెడ్డి

దెబ్బతిన్న పంటల పరిశీలన

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని తూర్పు కొప్పెరపాడు, చందలూరు, నూజిల్లపల్లి గ్రామాల్లో తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతుల పొలాలను స్థానిక టీం సభ్యులతో కలిసి ఎఒ సుబ్బారెడ్డి శుక్రవారం పరిశీలించారు. టీం సభ్యులు తప్పనిసరిగా పంట పొలాలను పరిశీలించి, వాస్తవ సాగుదారులను గుర్తించి, 33శాతం కంటే ఎక్కువ నష్టపోయిన రైతులు జాబితాను 17లోపు పంపాలని కోరారు. శనగ పంట సాగు చేసి నష్టపోయిన రైతులను గుర్తించి, ఏ మేరకు పంట నష్టం జరిగినదో అంతవరకు మరల శనగ విత్తనాలు నాటుకునే పనైతే రైతులకు రాయితీపై శనగలు సరఫరా చేస్తామని తెలిపారు.

మొక్కల పెంపకంపై అవగాహన కల్పిస్తున్న రోటరీ ప్రతినిధులు

మొక్కలు పెంచుదాం

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

మండలంలోని మక్కినవారిపాలెం, చెన్నుపల్లి పంచాయతీలోని ఎంపీయుపి స్కూల్ నందు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 200మొక్కలు నాటారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు తాళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ మొక్కలు నాటి చెట్లు పెంచడం వలన పర్యావరణాన్ని కాలుష్యం నుండి కాపాడుకోవచ్చని అన్నారు. పర్యావరణాన్ని ఆరోగ్య వంతమైన, స్వచ్ఛమైన వాతావరణం ఏర్పర్చుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి మద్దుమాల కోటేశ్వరరావు, చెరుకూరు నాగేశ్వరరావు, కుర్ర వెంకటరామయ్య, గరిమిడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దీనదయాల్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు

దీనదయాల్ యోజనకు ఎంపిక

ప్రజాశక్తి - పంగులూరు

దీన దయాల్ స్పర్శ యోజన స్కాలర్షిప్ పరీక్షలో మండలంలోని కొండ మంజులూరు ఎస్ఆర్‌జేఆర్‌వై జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు విజేతలుగా నిలిచారు. విద్యార్థులకు భారత తపాలా శాఖ నుండి రూ.6వేల స్కాలర్షిప్‌ను వారి పొదుపు ఖాతాలకు జమ చేయనున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్ పోస్టల్ డైరెక్టర్ తెలిపారు. డిపార్ట్మెంట్ ఆఫ్ పోస్ట్స్ ఇండియా ఆధ్వర్యంలో అక్టోబర్ 8న నిర్వహించిన దీన దయాల్ స్పర్శ యోజన స్కాలర్షిప్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 40మంది విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఇమ్మడిశెట్టి అనిత, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ చింతల వెంకటరావు, జంపని రవి, స్థానిక పోస్టు మాస్టర్ గుంటుపల్లి తిరుమలయ్య అభినందించారు.

ఏఎస్‌రావునగర్‌కు బస్సు నడపాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు నుండి ఏఎస్ రావు నగర్‌కు సూపర్ లగ్జరీ ఆర్టిసి బస్సు ఏర్పాటు చేయాలని ప్రయాణికుల సంఘం అధ్యక్షులు అన్నంబొట్ల మోహన్ కృష్ణ శాస్త్రి ఆర్టీసీ ఈడి ఓ కోటేశ్వరరావు, ఈడి ఆదాం సాహెబ్, నరసరావుపేట సిటిఎం, చిలకలూరిపేట డిపో మేనేజర్ రాంబాబుకు వినతి పత్రం అందజేశారు. ఇంకొల్లు, పావులూరు, నాగండ్ల, ద్రోణాదుల, మార్టూరు, చిలకలూరిపేట, నరసరావుపేట, మిర్యాలగూడ మీదుగా హైదరాబాదు ఏఎస్ రావు నగర్ కు నడపాలని కోరారు.

అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా మెయిన్ రోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. రోటరీ ప్రెసిడెంట్ మలాది శ్రీనివాసరావు, కార్యదర్శి చప్పిడి వీరయ్య, పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, డాక్టర్ ఉబ్బా దేవపాలన, షేక్ మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు, హరిజనులకు దేవాలయాల ప్రవేశం కోసం పోరాడి విజయం సాధించారాని అన్నారు. తమ్మన శ్రీనివాసరావు, సంకా సుబ్రహ్మణ్యం, మురళీసు ధాకరరావు, తమ్మన శ్రీనివాసరావు, డివిఎం సత్యనారాయణ, నాగసూరి సుబ్బారావు, అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, మురళి సుధాకరరావు పాల్గొన్నారు.

అమర జీవికి నివాళి అర్పిస్తున్న నేతలు

వేటపాలెం : సత్యం, అహింస, హరి జనోద్ధరన ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని యూనియన్ బ్యాంక్ ఎదురుగా ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా శుక్రవారం నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్య వైశ్య మాజీ జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రత్తి వెంకట సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు కోటి స్వామిగుప్తా, సెక్రటరీ సుబ్బారావు, గొడవర్తి రామకృష్ణ, ఊటుకూరి శ్రీమన్నారాయణ, పొన్నూరు రమేష్, జవ్వాది రంగనాథ గుప్తా, వాసవి క్లబ్ అధ్యక్షులు చుండూరు శ్రీనివాసులు, సెక్రటరీ నాని, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దోగుపర్తి బాలకృష్ణ, వనిత వైష్ణవి సంఘం అధ్యక్షులు తాతా సుజాత, అమరా సునీత, రీజనల్ చైర్మన్ చుండూరి గాయత్రి, తిరువీధుల ఉమామహేశ్వరరావు, సెనగపల్లి మోహనరావు, క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ కోడూరి రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : మండలంలోని ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత తొలి ఉప ప్రధానమంత్రి, తొలి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి, తెలుగు రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళులు అర్పించారు. హెచ్‌ఎం పిడపర్తి పేరిరెడ్డి నేతల త్యాగాలను విద్యార్థులకు వివరించారు.

భట్టిప్రోలు : అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వారి చిత్రపటాలకు ఎంపీపీ డివి లలిత కుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రథం సెంటర్, ఎంపీడీఒ కార్యాలయంలో గల పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్ కుందేటి రమేష్, ఎంపీడీఒ కుమార్, చంద్రశేఖర్, తహశీల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు, ఏఒ శైలజ, వైసిపి నాయకులు మల్లేశ్వరరావు, టిడిపి నాయకులు ఎట్లా జయశీలరావు, కుక్కల వెంకటేశ్వరరావు, ఎర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, సిరాజుద్దీన్, కంభం సుధీర్ పాల్గొన్నారు.

చీరాల : చిరస్మరణీయులు పొట్టి శ్రీరాములని ఎమ్మెల్సీ పోతుల సునీత, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక ముక్కోణపు పార్కు సెంటర్లోని శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు గుంటూరు మాధవరావు, కౌన్సిలర్ ప్రభాకరరావు, శాఖకొల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సంతనూతలపాడు : స్వాతంత్ర సమరయోధుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం, బస్టాండ్ సెంటర్లలో ఉన్న పొట్టి శ్రీరాములు, గాంధీజీ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధులు వివిఎస్ ప్రసాదరావు, జివిఎల్ ప్రసాదరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు జి బదరీనారాయణ, మహిళా క్లబ్ అధ్యక్షురాలు జి పద్మజ, ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ సెక్రటరీ పి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఎస్ సత్యనారాయణ, కోశాధికారి విసిహెచ్‌వి కష్ణారావు పాల్గొన్నారు.

వేటపాలెంలో అమరజీవికి ఆర్యవైశ్యుల ఘన నివాళి

వాడీవేడిగా మండల సమావేశం

ప్రజాశక్తి- హనుమంతునిపాడు

కనిగిరి నుంచి వేములపాడు ప్రయాణం చేయాలంటే నరక యాతన పడాల్సి వస్తుందని ఎంపిటిసిలు ధ్వజమెత్తారు. మండల సర్వసభ సమావేశం ఎంపిపి గాయం సావిత్రి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతునిపాడు ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, గాయంవారిపల్లి సర్పంచి ప్రజా ప్రతినిధులు ఆర్అండ్‌బి అధికారుల తీరుపై ధ్వజమెత్తారు. గత సమావేశాలలో కనిగిరి – వేములపాడు రోడ్డు వరకూ గుంతల మయంగా మారిందని, ఫలితంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాలలో విద్యుత్ లైన్లు ఇబ్బందికరంగా మారాయని పాత స్తంభాలు ఎక్కడ విరిగి పడతాయో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిపి గాయం సావిత్రి మాట్లాడుతూ అధికారులు సమా వేశానికి హాజరు కావడం పట్ల తమ అసహనాన్ని వ్యక్తం చేశారు. సమావేశంలో తహశీల్దారు పుల్లారావు, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ కష్ణారావు, ఎంఇఒ రమణయ్య, మెడికల్ ఆఫీసర్ సంధ్య, వైస్ ఎంపీపీలు కొదమల బెంజిమెన్, రుద్రపాటి శోభ, ఉపాధి హామీ పథకం ఎపిఎం వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక శాఖ అధికారి రాజశేఖర్, మద్ది తిరపతయ్య, సర్పంచి కత్తి రాజారావు, భవనం కష్ణారెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి గాయం సావిత్రి

స్పందన విద్యాసంస్థకు అవార్డు

ప్రజాశక్తి- రాచర్ల

రాచర్లలోని స్పందన విద్యా సంస్థకు స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు దక్కింది. నాణ్యమైన విద్యను అందించినందుకు గానూ బ్రెయిన్ ఫీడ్ జాతీయ సంస్థ ఈ అవార్డును అందజేసింది. హైదరాబాద్ హైటెక్ సిటీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో స్పందన విద్యాసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. ఈసంధ్భంగా సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్పందన విద్యాసంస్థకు బెస్ట్ స్కూల్ అవార్డు రావడం గర్వకారణమని తెలిపారు.ం

పిట్టలవానిపాలెంలో ఇంటింటికీ టిడిపి

ప్రజాశక్తి - బాపట్ల

ప్రతి ఇంటికి టిడిపిని చేరువ చేయడమే లక్ష్యంగా టిడిపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్ర వర్మ చేపట్టిన ఇంటింటికి టిడిపి, మీ మాట – నా బాట కార్యక్రమం శుక్రవారం పిట్టలవానిపాలెంలో నిర్వహించారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సాంబరాజు, అఫ్జల్, మీరా పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

ప్రజాశక్తి -రేపల్లె

మండలంలోని పేటేరు గ్రామంలో జెడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆర్డిఓ హేలా షారోన్, తహశీల్దారు డి మల్లికార్జునరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశుభ్రమైన ప్రదేశాల్లో తయారు చేయాలని ఆదేశించారు. విద్యార్థులంతా బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

విజ్ఞాన శాస్త్రం విడదీయరానిది

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మానవ జీవితం శాస్త్ర విజ్ఞానంతో ముడిపడి ఉందని వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కర్ర అరుణ కుమారి అన్నారు. శుక్రవారం పాఠశాల స్థాయి ఎక్షిఫో ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన అంశాలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా అంబటి జాకాబ్, కన్వీనర్‌గా రెడ్డి సుధాకర్, కో ఆర్డినేటర్లుగా గుర్రం మురళీమోహన్, కె శివరామకృష్ణ వ్యవహారించారు.

వికలాంగులు ఆత్మస్థైర్యంతో జీవించాలి

ప్రజాశక్తి- కనిగిరి

వికలాంగులు ఆ్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఆర్‌డిఒ పాలపర్తి జాన్ ఇర్విన్ తెలిపారు. కనిగిరి పట్టణంలోని గార్లపేట రహదారిలో శ్రీ సాయి కష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు విడి నరసయ్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వికలాంగుల ఆశ్రమాన్ని ఆర్‌డిఒ జాన్ ఇర్విన్, కనిగిరి డిఎస్‌పి రత్నాకరం రామరాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివరామకష్ణారెడ్డి, బిటిఎ అధ్యక్షుడు శ్రీనివాసులు, జన విజ్ఞాన వేదిక కార్యదర్శి గయాజ్, కవి కొండ్రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, బిటిఎ మాజీ అధ్యక్షుడు ప్రతాప్ పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర..' నిర్వహించాలి

ప్రజాశక్తి-మార్కాపురం

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి కోరారు. స్థానిక వెలుగు కార్యాలయంలో అధికారులతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎల్‌డిఒ బివిఎన్ సాయికుమార్ పాల్గొన్నారు.

మోజేష్ కుటుంబానికి అండగా ఉంటాం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నాగెపోగు మోజేష్ కుటుంబానికి అండగా ఉంటామని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం తెలిపారు. పుల్లలచెరువు మండలంలోని మల్లాపాలెం గ్రామంలో మోజేష్ కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు జవ్వాజి రాజు తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేని సుజాతా రెడ్డికి సత్కారం

ప్రజాశక్తి - కనిగిరి

7వ వార్డు కౌన్సిలర్, వైసిపి మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాతా రెడ్డి వైసిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితుయ్యారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపిపి దంతులూరి ప్రకాశం అభినందించారు.

స్ట్రాంగ్ రూమ్స్ పరిశీలించిన ఆర్డీవో

ప్రజాశక్తి -రేపల్లె

రానున్న పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా ఆర్డీఒ హేలా షారోన్ స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. పట్టణంలోని ఏబిఆర్ డిగ్రీ కాలేజిని శుక్రవారం సందర్శించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివరాలను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వహణ అంశాలపై అధికారులతో చర్చించి సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి విజయ సారథి, తహశీల్దారు డి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

శనివారం 16 డిసెంబర్ 2023

ఎమ్మెల్సీ సాబ్జీ మృతి తీరని లోటు

ప్రజాశక్తి - బాపట్ల

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సాబ్ జీ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడం సిపిఎంకు, ప్రజాఉద్యమాలకు తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య పేర్కొన్నారు. ఆయన మృతికి తీవ్ర సంతాపం తెలిపారు. శ్చిమగోదావరి జిల్లా ఉండి మండలంలో అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపేం దుకు వెళ్లి తిరిగి వస్తూ చెరుకువాడ వద్ద ప్రమాదానికి గురై మృతి చెందడం బాధాకరమని అన్నారు. సాబ్ జీ మృతికి సిపిఎం పట్టణ కార్యదర్శి భోగిరెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్, సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వై భాస్కరరావు, కె నాగేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు, అధ్యక్షులు జె వినయ్ కుమార్, జెవివి రాష్ట్ర కార్యదర్శి కుర్రా రామారావు సంతాపం ప్రకటించారు.

నిర్మలను హతమార్చింది భర్తే

ప్రజాశక్తి - పర్చూరు

సమావేశంలో సిఐ అక్కేశ్వరరావు

మండలంలోని ఏదుబాడు గ్రామానికి చెందిన నిజాంపట్నం నిర్మల (54) గత మార్చిలో హత్యకు గురైంది. ఈమెకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వ్యవసాయంలో నష్టం వచ్చి ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇంట్లో ఉరివేసుకొని చనిపోయినట్లు అందరూ అప్పట్లో భావించారు. ఆమె భర్త శ్రీనివాసరావు కూడ తన భార్య ఆత్మహత్య చేసుకున్నట్లు అందరినీ నమ్మించాడు. అనంతరం మే నెల్లో చీరాల ప్రభుత్వ వైద్యశాల నుండి ఆమె ఆత్మహత్యకు సంబంధించిన రిపోర్ట్ పర్చూరు పోలీస్ స్టేషన్‌కు చేరింది. అందులో నిర్మలది ఆత్మహత్య కాదని, గొంతు దగ్గర గాయాలు ఉండటంతో ఎవరో హత్య చేసినట్లు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో విస్తుపోయిన పోలీసులు హత్యా కోణంలో విచారణ చేపట్టారు. భర్త శ్రీనివాసరావుపై అనుమానంతో అతని కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. విషయం తెలుసుకున్న శ్రీనివాసరావు ఏదుబాడు విఆర్ఒ బుల్లిబాబు ముందు శుక్రవారం లొంగిపోయినట్లు సీఐ అక్కేశ్వరరావు తెలిపారు. పోలీసులు అతన్ని అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. నిర్మల అక్రమ సంబంధం పెట్టుకోవడంవల్లే ఆమెను గొంతు నులిమి చంపి, ఆత్మహత్య చేసుకున్నట్లు సృష్టించానని ఒప్పుకున్నట్లు సిఐ వివరించారు. నిందుతుడిని కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్సై రవి శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అవగాహన సదస్సు

ప్రజాశక్తి - చీరాల

రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో సిలబస్ పరిచయం చేయడం, అభ్యర్థుల సందేహాలు నివృత్తి చేసేందుకు డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, జెవివి, డిబిఆర్సి ఆధ్వర్యంలో గ్రూప్ 2 అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. ఈ సదస్సుకు ఎంఎల్‌సి, ప్రముఖ విద్యావేత్త, పోటీ పరీక్షల నిపుణులు కెఎస్ లక్ష్మణరావు హాజరవుతారని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9440666193, 9398833922 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న టిడిపి నాయకులు

బాధితులకు టిడిపి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని కోనేటిపురం గ్రామానికి చెందిన కేశన శంకర్రావు, జలకన్యలకు చెందిన పూరి ఇళ్లు ఈనెల 12న విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమై నిరాశ్రయులు అయ్యారు. సుమారు రూ.లక్షపైగా ఆస్తి నష్టం వాటిల్లింది. ప్రమాద విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు బొర్ర శేషగిరిరావు బాధిత కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర సరుకులు, బట్టలు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ వాకా ఆనంద శేషబాబు, గోవర్ధనగిరి నవీన్ పాల్గొన్నారు.

మహానటి సావిత్రి సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి -రేపల్లె

సావిత్రికి నివాళి అర్పిస్తున్న కొమ్మినేని శ్రీనివాసరావు

విద్యకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ జగనన్న అమలుచేస్తున్న సంస్కరణలకు మహానటి సావిత్రమ్మ స్కూల్ ఆదర్శంగా నిలిచిందనీ ఎపి ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వడ్డివారిపాలెంలో మహానటి సావిత్రి స్థాపించిన శ్రీమతి సావిత్రి, గణేష్ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో జరిగిన మహానటి సావిత్రి 88వ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఆదర్శమని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. అవార్డులు అందజేశారు. కార్పొరేట్ స్థాయికి మించి పాఠశాల నిర్వహణ ఉందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. మహానటి సావిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హెచ్‌ఎం మాధవి అధ్యక్షతన జరిగిన సభలో హైస్కూల్ టీచర్స్ బృందం, మహానటి సావిత్రి కళాపీఠం కొమ్మినేనిని గజమాలతో ఘనంగా సన్మానించారు. కళాపీఠం జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో ఏపీ మీడియా అకాడమీ సెక్రటరీ బాలగంగాధర్ తిలక్, ఉపాధ్యాయులు సుజాత, సర్పంచి వడ్డి సునీత – శ్రీనివాసరావు దంపతులు, వడ్డి లక్ష్మోజి, వడ్డి హనుమంతరావు, తులం రమణ (చంటి), పూర్వ విద్యార్థులు గరిగపాటి అంకమ్మ, కేసన తిరుపతి వెంకయ్య, సీనియర్ జర్నలిస్టులు సింహాద్రి కృష్ణ ప్రసాద్, లేబాక నాగేశ్వరావు, సాక్షి సుబ్బారావు, లోవరాజు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మద్దాల శ్రీనివాసరావు మృతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పరామర్శిస్తున్న మాజీ మంత్రి నక్క ఆనందబాబు

మండలంలోని ఐలవరంకు చెందిన టిడిపి నాయకుడు మద్దాల శ్రీనివాసరావు(37) అనారోగ్యంతో బాధపడుతూ రెండు రోజులుగా గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతి సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి నాక్కా ఆనందబాబు వైద్యశాలకు వెళ్లి మృద్దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపారు. పార్టీ నుండి శ్రీనివాసరావు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

అధిష్టాన నిర్ణయాలు ధిక్కరించడం సరికాదు

ప్రజాశక్తి - అద్దంకి

వైసిపి కార్యదర్శి కృష్ణారెడ్డి

రాబోయే ఎన్నికల్లో తిరిగి వైసిపి విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి తీసుకున్న నిర్ణయాలను దిక్కరిస్తూ బహిరంగ కార్యక్రమాలు నిర్వహించడం సరికాదని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బివి కృష్ణారెడ్డి అన్నారు. శాప్ నెట్ చైర్మన్ కృష్ణ చైతన్య అధిష్టాన నిర్ణయాన్ని దిక్కరిస్తూ రాబోయే ఎన్నికల్లో తాను పోటీచేస్తానని చెప్పడం సరికాదని అన్నారు. వైసీపీ శ్రేణులను అయోమయంలోకి నెట్టడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధిష్టానంతో ఒకటికి పది సార్లు చర్చించి ఏవైనా సమస్య ఉంటే పరిష్కరించుకోవాలని అన్నారు. బహిరంగ సభలు నిర్వహించడం ద్వారా పార్టీకి నష్టం తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. రాష్ట్ర వ్యాపితంగా చాలా నియోజకవర్గాల్లో మార్పులు జరుగుతున్నాయని అన్నారు. అందులో భాగంగా తగిన సర్వేల ఆధారంగా అద్దంకి ఇంచార్జిగా పాణెం హనిమిరెడ్డిని నియమించారని తెలిపారు. అదికూడా చైతన్యకు చెప్పి తగిన ప్రాధాన్యతతో కూడిన హామీ ఇచ్చారని అన్నారు. అక్కడ మెదలకుండా ఉండి ఇక్కడ బహిరంగ వేదికలెక్కడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి హనిమిరెడ్డి గెలుపు కోసం పనిచేయాలని కోరారు.

ఇతరులకు సాయం చేయడమే క్రిస్మస్

ప్రజాశక్తి - కర్లపాలెం

చీరలు పంపిణీ చేస్తున్న పాస్టర్ ఇమ్మానియేల్

నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము అనే బైబిల్ వాక్యాన్ని బట్టి ఇతరులకు సహాయం చేయడమే నిజమైన క్రిస్మస్ అని రెవరెండ్ వి ఇమాన్యుల్ తెలిపారు. మండలంలోని నర్రావారిపాలెం పెనుయేలు ప్రార్థన మందిరంలో ఏర్పాటు చేసిన దైవ సేవకుల సెమీ క్రిస్మస్ వేడుకలల్లో ఆయన ప్రసంగించారు. లోకంలో ఉన్న పాపమును అంతం చేయడానికి ఏసుప్రభు జన్మించాడని ఆయన గుర్తు చేశారు. నిజమైన క్రిస్మస్ అంటే ఇతరులకు మనకు ఉన్న దానిలో సహాయం చేయమని కోరారు. అనంతరం 50మంది దైవ సేవకులకు నూతన వస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు కాగిత డేవిడ్, దైవ సేవకులు, విశ్వాసులు పాల్గొన్నారు.

భూముల చట్టంపై నేడు సమీక్ష

ప్రజాశక్తి - బాపట్ల

నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

ల్యాండ్ యాక్ట్ టైటిలింగ్‌పై ఈనెల16న బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు భీమా లీలా కృష్ణ తెలిపారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 18నుండి 22వరకు కోర్టు విధులను బహిష్కరించి ప్రజలు నష్టపోయే విధానాన్ని తెలియజేసి ల్యాండ్ యాక్ట్ టైటిలింగ్ రద్దు చేసే వరకు పోరాటాలు సాగించాలని అన్నారు. భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పనకు 16న అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందని తెలిపారు. సమావేశానికి అందరూ హాజరు కావాలని కోరారు.

హేతువాది పుస్తకావిష్కరణ చేస్తున్న గుమ్మా వీరన్న

విశ్వం భౌతికవాదమే..

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

విశ్వం శక్తి రూపంలో ఉన్నా, పదార్ధ రూపంలో ఉన్నా అది అంతా భౌతికమేనని భారత హేతువాద సంఘ ఉపాధ్యక్షులు డాక్టర్ గుమ్మా వీరన్నఅన్నారు. స్థానిక రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్‌లో 3వ రోజు జరిగిన సమావేశంలో ఆయన భౌతిక వాస్తవిక వాదం అంశంపై మాట్లాడారు. విశ్వ పరిణామశీలి అన్నారు. విశ్వం నియమ బద్ధం అన్నారు. విశ్వ తత్వం – విశ్వ పరిణామం అంశంపై భారత హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ మాట్లాడారు. విశ్వంలో మానవుడు విడదీయలేని అంతర్భాగం అన్నారు. విశ్వాన్ని సృష్టించలేమని, నాశనం చేయలేమని అన్నారు. సమావేశానికి ఏపి హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి అధ్యక్షత వహించారు. జీవోత్పత్తి – పరిణామం అంశంపై మేడూరి సత్యనారాయణ మాట్లాడారు.

సమావేశంలో ఉపాధి కల్పన మేనేజర్ టి భరద్వాజ

సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి - సంతనూతలపాడు

మండలంలోని ఎండ్లూరుడొంక వద్ద నున్న మహిళా ప్రాంగణం నందు జిల్లా మేనేజర్ అంజమ్మ అధ్యక్షతన స్కిల్ హబ్ ముగింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి టి భరద్వాజ విచ్చేసి మాట్లాడుతూ నిరుద్యోగ మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంతనూతలపాడు నియోజకవర్గం నందు ఏర్పాటు చేసిన స్కిల్ హబ్‌లలో శిక్షణతోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పించడం శుభ పరిణామని అన్నారు. స్టేప్ మేనేజర్ పి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మహిళలు ఇలాంటి నైపుణ్య శిక్షణలో మెళుకువలు నేర్చుకొని ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి అవకాశాలతో రాణించాలని అన్నారు. జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఆర్ లోకనాథం మాట్లాడుతూ అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్ 3నెలలు శిక్షణనిచ్చి ఉపాధి అవకాశాలు కోసం వివిధ ప్రైవేట్ కంపెనీలతో ఇంటర్వ్యూలు నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నైపుణ్య శిక్షణ సర్టిఫికెట్, ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. డిప్యూటి తాసిల్దార్ వెంకటేశ్వర్లు, మోడల్ కెరీర్ సెంటర్ వైపి డి రమేష్‌బాబు, ప్లేస్మెంట్ ఎగ్జిక్యూటివ్ షేక్ ఈశ్ భాష, ఇ శ్రీనివాసచారి, షేక్ బాషా, కల్పన, జి అంజని, శాంతకుమారి పాల్గొన్నారు.

ఎంఇఓకు నోటీసు అందజేత

ప్రజాశక్తి - చీరాల

సమగ్ర శిక్షణ ఉద్యోగులను రెగ్యులైజేషన్ చేసి వేతనం పెంపు, బకాయిల విడు దల వంటి సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 16నుండి పెన్డౌన్ చేస్తున్నట్లు ఎంఇఓకు నోటీసు అందజేశారు. సమస్యల పరిష్కారం కోసం వివిధ ఆందోళన కార్యక్రమాలతో పాటు జనవరి 11న విజయవాడలో వేలాదిమంది ఉద్యోగులతో ధర్నా చేయనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 20నుండి పూర్తిస్థాయి సమ్మెలోకి వెళుతున్నామని చెప్పారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో ఏ నాగరాణి, రమణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సాబ్జీ మృతి..

ప్రజాఉద్యమాలకు తీరని లోటు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి ప్రజా స్వామిక ఉద్యమాలకు తీరని లోటని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓ.వీరారెడ్డి, డి.వీరాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ, యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు షేక్ సాబ్జీ సంతాపసభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాబ్జీ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి.. నివాళు లర్పించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్య క్షులు ఎస్.రవి, సహాధ్యక్షులు అబ్దుల్ హై, నాయకులు పాల్గొన్నారు.

కనిగిరి: స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ, యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ

కనిగిరిలో నివాళులర్పిస్తున్న మీగడ వెంకటేశ్వర్లరెడ్డి

యుటిఎఫ్ ఆధ్వర్యంలో నివాళి

నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

అధ్యక్షులు షేక్ సాబ్జీ సంతాప సభ శుక్రవారం నిర్వహించారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వెంకటేశ్వర్లరెడ్డి, నాయకులు వి.మాలకొండారెడ్డి, కె.కృష్ణమూర్తి, బి.వృషేంద్ర, ఎస్‌కె.ఖాజారహంతుల్లా పాల్గొన్నారు.

జెవివి నివాళి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ, యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు షేక్ సాబ్జీ మృతికి జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండ్లా శ్రీనివాసులు, సి.హెచ్.జయప్రకాశ్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఆయన మృతి పట్ల జెవివి ప్రకాశం జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిందన్నారు. సాబ్జీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పంట నష్టం అంచనాలు

18 లోపు తయారుచేయాలి

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటనష్టం అంచనాలు ఈనెల 18వ తేదీలోగా తయారు చేయాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుండి వ్యవసాయ శాఖ, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులతో పంట నష్టం అంచనాలు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, గృహ నిర్మాణాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల తుపానుకు దెబ్బతిన్న పంటల నష్టాల అంచనాలను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారులకు చెప్పారు. ఈనెల 18 నాటికి తయారు చేసిన పంట నష్టం వివరాలు సచివాలయాల్లో ప్రదర్శించాలన్నారు. పంటనష్ట వివరాలపై రైతుల నుండి వచ్చిన

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

అభ్యంతరాలు ఈనెల 26 నాటికి పరిష్కరించేయాలన్నారు. జిల్లాలో గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో వేమూరు, భట్టిప్రోలు, అమర్తలూరు గృహ నిర్మాణాల పురోగతిలో మండలాల ఎంపీడీవోల పనితీరు బాగా లేదని కలెక్టర్ హెచ్చరించారు. గృహ నిర్మాణాల పనుల పురోగతిపై నిర్లక్ష్యం చేసే అధికారులకు సంజాయిషీ నోటీసులు ఇవ్వాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్‌ను కలెక్టర్ ఆదేశించారు. చీరాల మున్సిపాలిటీలో అర్బన్ హౌసింగ్ పనుల్లో కమిషనర్ పనితీరు బాగా లేదన్నారు. జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని పంచాయతీ రాజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పనులు పూర్తి చేసిన భవనాలు వెంటనే సంబంధిత శాఖలకు అప్పగించాలన్నారు. జిల్లాలో ఓటర్ల నమోదు, తొలగింపులు, చేర్పుల కోసం వచ్చిన అర్జీలను ఈ నెల 25 తేదీ నాటికి విచారణ చేసి పరిష్కరించేయాలన్నారు. ఇ.వి.ఎం మిషన్లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శ్రీధర్, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జునరావు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, పంచాయతీ రాజ్ ఎస్.ఇ హరినారాయణ పాల్గొన్నారు.

అటవీశాఖ పరిధిలోని

చెట్లను అక్రమంగా అమ్మేస్తున్నారు..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఒంగోలు రూరల్ మండల పరిధిలోని చింతయ్యగారిపాలెం సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఫారెస్ట్ భూముల్లోని వివిధ రకాల చెట్లను గ్రామానికి చెందిన వ్యాపారి సింగోతు శ్రీనివాసులు అక్రమంగా నరికేసి.. అమ్ముకుంటున్నారు. విషయం తెలిసిన పలువురు గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు ఆ వ్యాపారితో మాట్లాడారు. ఏం జరిగిందో ఏమో.. అతడిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండానే వెనుదిరిగారు. అధికారులు చెప్పినా కూడా వ్యాపారి వెనక్కి తగ్గలేదు.

చోద్యం చూస్తున్న అధికారులు

చెట్లను కొట్టి.. ట్రాక్టర్‌కు లోడు చేసిన దృశ్యం

అటవీ సంపదైనా వేప చెట్లను నరికించి ట్రాక్టర్లతో లోడు చేసుకొని.. ఒంగోలుకు తీసుకెళ్లి అమ్మేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం కూడా వ్యాపారి మరికొన్ని ట్రాక్టర్లకు లోడ్ చేసుకొని వెళుతుండగా పలువురు గ్రామస్తులు అడ్డుకున్నారు. తదనంతరం ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వగా..వారు అక్కడికి వెళ్లి.. వ్యాపారితో మళ్లీ మాట్లాడారు. ఈ సందర్భంగా వ్యాపారి అధికారులకు అడిగినంత ఇవ్వడంతో వాళ్లు వ్యాపారిపై చిన్నపాటి కేసు మాత్రమే నమోదు చేసి.. వెళ్లిపోయారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఫారెస్ట్ అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు చెబుతున్నారు.

మెరుగైన వైద్య సేవలందించడమే ధ్యేయం

బాపట్ల ఏరియా వైద్యశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. బాపట్లలోని పొట్టి శ్రీరాములు ప్రాంతీయ వైద్యశాలను జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి కలిసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఓపీ విభాగం, ఆరోగ్యశ్రీ సేవలతో పాటు ప్రతి విభాగాన్ని ఆయన పరిశీలించారు. ప్రతిరోజూ సగటున 700 ఓపిలు నమోదు అవుతున్నాయని వైద్యాధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వైద్యం నిమిత్తం వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడారు. ఏ ప్రాంతం నుంచి వచ్చారు. ఏ రోగ సమస్యతో బాధపడుతున్నారంటూ ఆరా తీశారు. ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందుతుందా.? అంటూ వారికి పలు ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టారు. రోగుల సంఖ్య ఆధారంగా వైద్యశాలకు అవసరమైన ఔషధాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు ఔషధాల నిల్వలను పరిశీలించి ఇండెంట్ ద్వారా తెప్పించుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ఔషధాల విభాగం నుంచి సరఫరాలో కొరత ఏర్పడితే

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

అత్యవసరమైనవి కొనుగోలు చేసుకోవాలని వైద్య అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. వైద్య కళాశాల నిర్మాణంతో బాపట్ల జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. 500 పడకలతో జిల్లా వైద్యశాల, వైద్య కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. కనీసం 50శాతం మంది వైద్యాధికారులు పనిచేసే ప్రాంతంలోనే నివాసముండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దష్టికి తెచ్చారు. ఆయన వెంట బాపట్ల ఆర్డీవో జి రవీందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి వెంకటేశ్వర్లు, వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు

ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

బాపట్లలో నివాళులర్పిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

కలెక్టర్ రంజిత్ బాషా

ఒంగోలులో నివాళులర్పిస్తున్న ఏఎస్పీ నాగేశ్వరరావు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. పొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం స్థానిక బాపట్లలోని శ్రీ పొట్టి శ్రీరాములు ప్రాంతీయ వైద్యశాలలో జరిగింది. వైద్యశాల ఆవరణలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి స్థానిక కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పుష్పమాలలతో కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి, బాపట్ల ఆర్డీఓ జి.రవీందర్, బిసి సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారి బి.అర్జునరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎస్.విజయమ్మ, మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ పాల్గొన్నారు.

ఒంగోలు కలెక్టరేట్: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగంతో తెలుగు ప్రజల కోసం సాధించిన రాష్ట్ర అభివృద్ధికి మనందరం కలిసి కట్టుగా కృషి చేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం ఒంగోలులోని సివిఎన్ రీడింగ్ రూమ్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ వైఎం ప్రసాదరెడ్డితో కలిసి పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జిల్లా బిసి సంక్షేమ అధికారి అంజల, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, ఏఎంసి ఛైర్మన్ కొఠారి రామచంద్రరావు, ఒంగోలు తహశీల్దార్ పి.మురళి, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు.

అమరజీవి త్యాగం చిరస్మరణీయం

ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని అదనపు ఎస్‌పి(అడ్మిన్) కె.నాగేశ్వరరావు తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఎస్‌పి ఆదేశాల మేరకు జిల్లా ఎస్‌పి కార్యాలయంలో ఎఎస్‌పి, అధికారులు, సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి.. ఘనంగా నివాళులర్పించారు. ఎఎస్‌పి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణతో పాటు భారతదేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు కారకులయ్యారన్నారు. స్వాతంత్ర్య ఉద్యమాలలో ప్రముఖపాత్ర వహించి స్వాతంత్ర్య సమరయోధునిగా గుర్తింపబడ్డారని, వారి జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. కార్యక్రమంలో ఎస్‌బి డిఎస్‌పి బి.మరియాదాసు, డిపిఒ ఏఒ ఎం.సులోచన, డిసిఆర్‌బి సిఐ భీమానాయక్, ఆర్‌ఐ శ్రీహరిరెడ్డి, డిపిఒ సిబ్బంది పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా: నేటి యువత మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో కృషిచేసి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అడిషనల్ ఎస్పీ పి.మహేష్ ఆకాంక్షించారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు, భారతదేశపు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్‌ల వర్ధంతుల సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏ.ఆర్ డి.ఎస్.పి ఎమ్.డి.హెచ్ ప్రేమ్ కుమార్, ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, వెల్ఫేర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్‌నాయక్, అడ్మిన్ ఆర్.ఐ ఎల్.మన్మధరావు, హోంగార్డ్ ఆర్ఐ ఎల్.గోపీనాథ్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు

తన చిరకాల మిత్రులు, తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికైన రేవంత్‌రెడ్డిని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి శుక్రవారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి..శుభాకాంక్షలు తెలియజేశారు.

- ప్రజాశక్తి, ఒంగోలు

సెమీ క్రిస్మస్ వేడుకలు

దర్శిలో శుక్రవారం జరిగిన ఐక్య సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి..

- ప్రజాశక్తి, దర్శి